

పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు మహిళలు రాణించాలి

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య
సంచలన దినపత్రిక



ఉదయం తాగే టీ నుంచి రాత్రి డిన్నర్ వరకు... ప్రతి దాంట్లో జీఎస్టీ ప్రయోజనం

సంపుటి : 03 సంచిక : 215 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 15-09-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## రెండు పడవ ప్రమాదాల్లో 193 మంది జలసమాధి!

వాయవ్య కాంగోలో రెండు వేర్వేరు పడవ ప్రమాదాలు

మొదటి ప్రమాదంలో నదిలో పడవకు నిప్పు, 107 మంది మృతి

రెండో ప్రమాదంలో 86 మంది విద్యార్థుల జలసమాధి

అధిక బరువు, రాత్రి ప్రయాణాలే కారణాలని ప్రాథమిక అంచనామిగతా 2లో



## అది చిన్న విషయం కాదు.. ఆ నిర్ణయంతో భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్నాయి

భారత్‌పై 50 శాతం సుంకం.. సంబంధాలు దెబ్బతిన్నాయన్న ట్రంప్

రష్యా నుంచి ఆయిల్ కొనడమే టారిఫ్‌లకు కారణమని వెల్లడి

ఇది అంత తేలికైన నిర్ణయం కాదని వ్యాఖ్య

రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తున్నందుకు తాము విధించిన 50 శాతం దిగుమతి సుంకం (టారిఫ్), ఇరు దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీసిందనిమిగతా 2లో



## భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం 86 శాతం పూర్తయింది



- వేగంగా సాగుతున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం
- ఇప్పటికే 86 శాతం పనులు పూర్తి
- 2026 జూన్‌లో విమాన సర్వీసులు ప్రారంభంమిగతా 2లో

## మెడికల్ కాలేజీలపై జగన్ అబద్ధాలు చెబుతున్నారు

**నిర్మించకుండానే నిర్మించామని ప్రచారం చేసుకున్నారు**

**తాము అమలు చేసేది పీపీపీ విధానమేనని స్పష్టీకరణ**

**కాలేజీల నిర్వహణ ప్రభుత్వానిదేనని హామీ**

బెదిరింపులకు భయపడేది లేదని తేల్చిచెప్పిన సీఎం

ఏపీలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై సీఎం చంద్రబాబు స్పందించారు.

తాము మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

కేవలం పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలోనే ముందుకు వెళుతున్నామని, దీనివల్ల ఎవరికీ అన్యాయం జరగదని హామీ ఇచ్చారు.

నిర్వహణ బాధ్యతలు పూర్తిగా ప్రభుత్వానివే ఉంటాయని, వైద్య విద్యార్థులకు గానీ, రోగులకు గానీ ఎలాంటి ఇబ్బంది రానివ్వబోమని తేల్చి చెప్పారు.

ఈ విషయంలో ఎవరు బెదిరించినా భయపడే పరిస్థితి లేదని, ప్రభుత్వం తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తుందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా చంద్రబాబు వైసీపీ అధినేత జగన్ పై మండిపడ్డారు.

మెడికల్ కాలేజీలు నిర్మించకుండానే, అన్నీ పూర్తి చేశామని జగన్ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.



మెడికల్ కాలేజీలు నిర్మించకుండానే, అన్నీ పూర్తి చేశామని జగన్ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, ప్రభుత్వ విధానాలపై స్పష్టత ఇచ్చారు.

ఏపీలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై సీఎం చంద్రబాబు స్పందించారు. తాము మెడికల్ కాలేజీలనుమిగతా 2లో

## పీపీపీ అంటే పే ఫర్ ప్రాజెక్టుగా అర్థం మార్చేశారు



- ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ఆరోగ్యశ్రీ సేవలు ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తుందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత సీదిరి అప్పలరాజు మండిపడ్డారు.
- పండగ సందర్భంగా మెగా సెల్ పెట్టినట్లు ఫ్రీ గా మంత్రులు ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌కి కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు.మిగతా 2లో

## ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమే



- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఆందోళన బాటపట్టిన విషయం తెలిసిందే.
- ఈ నెల 15 నుంచి కాలేజీల నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చారు.
- ఈ క్రమంలోనే రాష్ట్రంలో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు, విద్యార్థుల సమస్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ రియాక్ట్ అయ్యారు.మిగతా 2లో

## 'వదిలే ప్రసక్తే లేదు.. సీబీఐకి కంప్లైంట్ చేస్తా'

10th క్లాస్ పాస్ కాలేదనే సాకుతో ఆపడం కరెక్ట్ కాదు: కవిత

బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్ - సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కల్వకుంట్ల కవిత ను ఘనంగా సత్కరించారు.



బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్ - సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కల్వకుంట్ల కవిత ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. సింగరేణిలో అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తామని కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మిగతా 2లో

## బొగ్గు వేలం ఎక్కడున్నా వెళ్తాం

**సింగరేణిలో మార్పులు తీసుకొస్తున్నాం**

**కొత్త బ్లాకులు రాకపోతే సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదం**

**గత పాలకులు ఈ అంశాన్ని విస్మరించి వేలంలో పాల్గొనలేదు**

**సత్తుపల్లి, కోయగూడెం బ్లాకులను కోల్పోయాం**

రూ.60వేల కోట్ల రెవెన్యూ నష్టం వచ్చింది.. సింగరేణికి రూ.15 వేల కోట్ల నష్టం

గ్రీన్ హైడ్రోజన్ గురించి ఆలోచిస్తున్నాం: విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

దేశంలో, ప్రపంచంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సింగరేణిలో మార్పులు తీసుకొస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

సింగరేణి కేవలం బొగ్గు గనులకు పరిమితం కాకుండా ఇతర ఖనిజాల వేలంలో పాల్గొనేలా నిర్ణయం తీసుకున్నాం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు.

సింగరేణి తెలంగాణ రాష్ట్ర ఆత్మ అని, ఈ సంస్థ కేవలం ఉపాధికే పరిమితం కాకుండా స్థానికులకు ఒక నమ్మకం కలిగిస్తోందన్నారు.

సింగరేణికి అదనంగా రావాల్సిన బొగ్గు బ్లాకులు దక్కకపోవడం, కొత్త బ్లాకులు కేటాయించక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు.

కర్ణాటకలోని రాయచూర్, దేవదుర్గ్ బెల్ట్‌లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో సింగరేణి పాల్గొందన్నారు.

మన రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయని, సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయన్నారు.

దేశంలో, ప్రపంచంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సింగరేణిలో మార్పులు తీసుకొస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. సింగరేణి సీఎండీ బలరాంతో కలిసి సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మిగతా 2లో



## మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదు



- జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపూర్‌లో పర్యటిస్తున్నారు.
- ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.
- మణిపూర్ లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరమన్నారుమిగతా 2లో

## జగన్ మళ్లీ సీఎం అయితే.. పాలన అమరావతి నుంచే

**లక్ష కోట్ల వ్యయం భరించలేకే 3 రాజధానుల ఆలోచన అన్న సజ్జల**

ఇక విశాఖకు వెళ్లే ఆలోచన లేదని స్పష్టీకరణ

మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో సజ్జల కీలక వ్యాఖ్యలు

అమరావతి అసాధ్యం.. విజయవాడ-గుంటూరు మధ్య కట్టండి: ప్రభుత్వానికి సజ్జల సలహా

అమరావతి నిర్మాణం రాష్ట్రానికి తలకు మించిన భారమన్న సజ్జల



చంద్రబాబు ప్రభుత్వం వాస్తవాలు గ్రహించి నిర్ణయం తీసుకోవాలని హితవుపలి మిగతా 2లో

## ఈ ఖరీఫ్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

**ధాన్యం సేకరణకు పక్కా ప్రణాళిక**

కాకినాడలో ఉభయ గోదావరి జిల్లాల అధికారులతో మంత్రి నాదెండ్ల సమీక్ష

కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతులకు చెల్లింపులు

గత ప్రభుత్వ బకాయిలు రూ.1,674 కోట్లు చెల్లించామని వెల్లడి

అక్టోబర్ రెండో వారం నుంచే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు



ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర రైతుల నుంచి రికార్డు స్థాయిలో 50 లక్షల మెట్రిక్ టన్నులమిగతా 2లో

## రెండు పడవ ప్రమాదాల్లో 193 మంది జలసమాధి!

మధ్య ఆఫ్రికా దేశమైన కాంగోలో రెండు వేర్వేరు చోట్ల జరిగిన ఘోర పడవ ప్రమాదాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. కేవలం రెండు రోజుల వ్యవధిలో జరిగిన ఈ దుర్ఘటనల్లో విద్యార్థులు సహా కనీసం 193 మంది ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది గల్లంతయ్యారు. ఈ ప్రమాదాలు వాయవ్య కాంగోలోని ఈక్వేటర్ ప్రావిన్స్‌లో చోటుచేసుకున్నాయని అధికారులు తెలిపారు. సాయంత్రం లుకోలెలా ప్రాంతంలోని కాంగో నదిలో దాదాపు 500 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ పడవలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో పడవ అదుపుతప్పి నదిలో బోల్తా పడింది.

## అది చిన్న విషయం కాదు.. ఆ నిర్ణయంతో భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్నాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. ఇది ఇరు దేశాల మధ్య విభేదాలకు కారణమైందని ఆయన తొలిసారి బహిరంగంగా వ్యాఖ్యానించారు. శుక్రవారం ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు."రష్యాకు భారత్ అతిపెద్ద వినియోగదారు. వారు రష్యా నుంచి చమురు కొంటున్నందుకే నేను 50 శాతం టారిఫ్ విధించాను. ఇది అంత తేలికైన నిర్ణయం కాదు. ఈ నిర్ణయం చాలా పెద్దది. ఇది భారత్‌తో విభేదాలకు దారితీసింది" అని 'ఫాక్స్ %ు% (ఫ్రెండ్స్)' కార్యక్రమంలో ట్రంప్ తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి నేపథ్యంలో పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించగా, వాటిని పక్కనపెట్టి భారత్ చమురు కొనుగోళ్లను కొనసాగించడంతో అమెరికా ఈ కఠిన చర్యలు తీసుకుంది.వాస్తవానికి, వాషింగ్టన్ మొదట భారత దిగుమతులపై 25 శాతం అదనపు సుంకాలు విధించింది. ఆ తర్వాత, ఢిల్లీ తన కొనుగోళ్లను మరింత పెంచడంతో ఆగస్టు 27 నుంచి ఆ సుంకాలను 50 శాతానికి రెట్టింపు చేసింది. ఈ చర్యతో భారత్‌లో అమెరికా వ్యతిరేక సెంటిమెంట్ పెరిగింది.

## ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమే

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఆందోళన బాటపట్టిన విషయం తెలిసిందే. ఈ నెల 15 నుంచి కాలేజీల నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు, విద్యార్థుల సమస్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ రియాక్ట్ అయ్యారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ (ట్విట్టర్) వేదికగా ట్వీట్ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు యువతను నిలువునా మోసం చేశాయని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించక ప్రైవేటు కళాశాలలు మూతపడే దుస్థితి వచ్చిందని బండి సంజయ్ అన్నారు.

## మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదు

జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపూర్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.మణిపూర్ లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరమన్నారు. భారత్‌లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం 86 శాతం పూర్తయింది

విజయనగరం: భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమాన సర్వీసులు 2026 జూన్‌లో ప్రారంభమవుతాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. విమానాశ్రయ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.పనుల పురోగతి, పూర్తికావాల్సిన నిర్మాణాలు, తదితర అంశాలపై నిర్మాణ సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్ని సవాళ్లు ఎదురైనా జీఎంఆర్ సంస్థ పనులు ఆపడం లేదన్నారు. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు మాత్రం కొనసాగుతున్నాయని చెప్పారు.ఇప్పటి వరకు 86 శాతం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తయిందని చెప్పారు. విశాఖ నుంచి రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి అనేక సార్లు సమీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 7 పాయింట్లు గుర్తించామని చెప్పారు. "మార్చి, ఏప్రిల్‌లోగా ఈ రహదారి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. శ ఎలివేటెడ్ కారిడార్ కూడా ప్రతిపాదనలో ఉంది. బీచ్ కారిడార్ నిర్మాణం కోసం కూడా డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. విశాఖ నుంచి కొచ్చికి కనెక్టివిటీ కోసం వినతులు వచ్చాయి. విశాఖ నుంచి అంతర్జాతీయ కనెక్టివిటీ పెంచేందుకు దృష్టి సారించాం." అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న భోగాపురం విమానాశ్రయం పనులు శరవేగంగా సాగుతున్నాయి.

## పీపీపీ అంటే పే ఫర్ ప్రాజెక్టుగా అర్థం మార్చేశారు

తాడేపల్లి: ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ఆరోగ్యశ్రీ సేవలు ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తుందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. పండగ సందర్భంగా మెగా సెల్ పెట్టినట్లు ఫ్రీ గా మంత్రులు ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌కి కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. "పీపీపీ మంచిదని మంత్రులు మాట్లాడుతున్నారు. ప్రైవేట్‌కి మెడికల్ కాలేజీలు ఇవ్వడం ట్రయిల్ రన్‌గా మొదలు పెట్టారా? అంటూ అప్పలరాజు ప్రశ్నించారు."భవిష్యత్‌లో ఎన్ని చూడాలో.. టూరిజం కూడా ప్రైవేట్‌కి ఇచ్చేశారు.. అన్ని టూరిజం కార్యాలయాలను అమ్మకాలకు పెట్టారు. మంత్రులకు సిగ్గు ఉందా?. మంత్రులు రాజీనామా చేసి వల్ల పదవులు కన్సల్టెన్సీకి ఇవ్వండి.. వాళ్లు ప్రభుత్వం నడుపుతారు. మంత్రి పదవులు కాపాడుకోవడానికి పీపీపీని సమర్థిస్తారా?. పీపీపీ బాగుంటే, బ్రహ్మాండంగా ఉంటే ఎయిమ్స్‌ని కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదు?" అంటూ అప్పల రాజు నిలదీశారు.టెక్నాలజీ మెరుగుపరచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. హోంమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఫెయిల్యూర్ మంత్రులు. ఏది అడిగిన డబ్బులు లేవని అంటున్నారు.. మరి రెండు లక్షల కోట్లు అప్పు ఎక్కడ?. నచ్చిన పని చేయడానికి లక్షల కోట్లు అప్పులు చేస్తారు. పేద ప్రజలకు సీట్లు ఇవ్వడానికి ఇష్టం ఉండదు. ఆరోగ్యశ్రీ ఇప్పుడు ఉన్నట్లు నడిపితే 2500 కోట్లు మిగులుతుంది.

## పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు మహిళలు రాణించాలి: తిరుపతిలో స్పీకర్ ఓం బిర్లా

మహిళలు విద్యావంతులై, స్వావలంబన సాధించినప్పుడే భారత్ సమ్మిళిత, అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పష్టం చేశారు. మహిళా నేతృత్వంలో సాగే అభివృద్ధే 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి బలమైన పునాది అని ఆయన అన్నారు. తిరుపతిలో తొలిసారిగా నిర్వహిస్తున్న పార్లమెంటు, రాష్ట్రాల మహిళా సాధికారత కమిటీల జాతీయ సదస్సును ఆయన ఆదివారం ప్రారంభించారు.'వికసిత్ భారత్ కోసం మహిళా నేతృత్వంలో అభివృద్ధి' అనే ప్రధాన అంశంతో ఈ రెండు రోజుల సదస్సు జరుగుతోంది. మహిళల అవసరాలకు తగిన బడ్జెట్ రూపకల్పన, ఆధునిక సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేలా మహిళలను శక్తివంతం చేయడం వంటి కీలక అంశాలపై ఇందులో చర్చిస్తారు. ఈ జాతీయ సదస్సుకు 20కి పైగా రాష్ట్రాల నుంచి చట్టసభల ప్రతినిధులు, విధాన రూపకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ, దేశ ప్రగతిలో మహిళా సాధికారత, శిశు సంక్షేమం అనేవి సాధారణ అంశాలు కాదని, అవే దేశానికి పునాదులని నొక్కిచెప్పారు. పంచాయతీల నుంచి పార్లమెంటు వరకు ప్రతి స్థాయిలో మహిళల భాగస్వామ్యం పెరగాలని ఆయన ఆకాంక్షించారు. చట్టాలు, విధానాల రూపకల్పనలో మహిళల పాత్ర పెరిగినప్పుడే వారు చారిత్రకంగా ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించగలరని తెలిపారు.ప్రభుత్వ నిబద్ధతకు 'నారీశక్తి వందన్ అధినియమ్' బిల్లు ఒక చారిత్రక నిదర్శనమని ఓం బిర్లా కొనియాడారు. కొత్త పార్లమెంటు భవనంలో ఆమోదం పొందిన తొలి బిల్లు ఇదేనని గుర్తుచేశారు. ఈ చట్టం ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే కొత్త తరం మహిళా నాయకులను సిద్ధం చేస్తుందని ఆయన వివరించారు.

## ఉదయం తాగే టీ నుంచి రాత్రి డిన్నర్ వరకు... ప్రతి దాంట్లో జీఎస్టీ ప్రయోజనం

ప్రజల దైనందిన జీవితంలోని ప్రతి అంశంలోనూ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆదివారం చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఉదయం తాగే టీ నుంచి రాత్రి తినే భోజనం వరకు ప్రతి వస్తువుపై జీఎస్టీ సంస్కరణల సానుకూల ఫలితాలు ప్రజలకు అందుతున్నాయని వివరించారు. ఈ సంస్కరణల వల్ల సామాన్యులకు ఎంతో మేలు జరుగుతోందని ఆమె స్పష్టం చేశారు.గతంలో 12 శాతం పన్ను శ్లాబులో ఉన్న 99 శాతం వస్తువులను ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల అనేక నిత్యావసర వస్తువులు మరింత చౌకగా లభిస్తున్నాయని, తద్వారా సామాన్య ప్రజలకు ప్రత్యక్షంగా ఉపశమనం కలుగుతోందని అన్నారు. ఇన్ పుట్ ఖర్చులు తగ్గడంతో ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి, అంతిమంగా వినియోగదారులకు ధరల భారం తగ్గుతుందని ఆమె విశ్లేషించారు.ప్రభుత్వం తీసుకొచ్చిన పారదర్శక, సులభతరమైన పన్నుల విధానాల వల్లే గత ఎనిమిదేళ్లలో పన్ను పరిధిలోకి వచ్చే వ్యాపారాల సంఖ్య 66 లక్షల నుంచి 1.5 కోట్లకు పెరిగిందని ఆమె గణాంకాలతో సహా వివరించారు. పన్ను వర్గీకరణలను మరింత స్పష్టంగా, సులభంగా మార్చడం వల్ల వ్యాపారులకు ఎలాంటి గందరగోళం లేకుండా పోయిందని, ఈ సౌలభ్యం తయారీదారులు, పంపిణీదారులు సైతం పన్ను వ్యవస్థలో చేరేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.2018లో రూ. 7.18 లక్షల కోట్లుగా ఉన్న స్థూల జీఎస్టీ వసూళ్లు, ఇప్పుడు రూ. 22.08 లక్షల కోట్లకు పెరిగాయని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ పెరుగుదల ప్రజలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తోందన్నారు. తనపై కొందరు విమర్శలు చేస్తూ, ప్రజలను ఇబ్బంది పెట్టడమే తన పని అని అంటున్నారని, కానీ తాము దేశం కోసం పనిచేస్తున్నామని ఆమె అన్నారు.

# బొగ్గు వేలం ఎక్కడున్నా వెళ్తాం

సింగరేణి కేవలం బొగ్గు గనులకు పరిమితం కాకుండా ఇతర ఖనిజాల వేలంలో పాల్గొనేలా నిర్ణయం తీసుకున్నాం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సింగరేణి తెలంగాణ రాష్ట్ర ఆత్మ అని, ఈ సంస్థ కేవలం ఉపాధికే పరిమితం కాకుండా స్థానికులకు ఒక నమ్మకం కలిగిస్తోందన్నారు. సింగరేణికి అదనంగా రావాల్సిన బొగ్గు బ్లాకులు దక్కకపోవడం, కొత్త బ్లాకులు కేటాయించక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. కర్ణాటకలోని రాయచూర్, దేవదుర్గ్ బెల్ట్‌లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో సింగరేణి పాల్గొందన్నారు.మన రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయని, సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయన్నారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రవేటు వ్యక్తులకు వెళ్లాయని అన్నారు. కీలక ఖనిజాల వెలికితీతలో కూడా కేంద్రం సింగరేణి సంస్థకు అవకాశం కల్పించాలని కోరారు. మరోవైపు గ్రీన్ ఎనర్జీలో కూడా ఈ సంస్థ ప్రవేశించిందని, పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోందన్నారు.ఇకపై దేశంలో ఎక్కడ బొగ్గు గనుల వేలం జరిగినా సింగరేణి సంస్థ పాల్గొంటుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సింగరేణి పరిధిలో ఉన్న ప్రస్తుత గనులు తరిగిపోతున్నాయని, మరో పదేళ్ల తర్వాత కూడా ఇదే పరిస్థితి కొనసాగితే సంస్థ ఉనికికి కూడా ప్రమాదం పొంచి ఉందని, ఈ ప్రమాదం బారి నుంచి సింగరేణిని కాపాడుకొని నిలబెట్టుకునేందుకే ఈ నిర్ణ యం తీసుకున్నామని చెప్పారు.సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే కె.విజయరమణారావు, సింగరేణి సీఎండీ బలరాం, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మిక సంఘాలతోపాటు బోర్డు విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. 'కేంద్ర బొగ్గు గనుల శాఖ నిర్వహించే వేలంలో పాల్గొనకుండా గత పాలకులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో సత్తుపల్లి, కోయగూడెం మైనింగ్ బ్లాకులు ప్రైవేటు వ్యక్తులకు దారాధత్తమయ్యాయి.తద్వారా రాష్ట్రానికి రూ.60వేల కోట్ల రెవెన్యూ నష్టం వచ్చింది. సింగరేణి సంస్థకు రూ.15వేల కోట్లు నష్టం కలిగింది. బొగ్గు గనుల వేలంలో పాల్గొంటే అటు సింగరేణితోపాటు ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది. సింగరేణికి కొత్త బ్లాకులు వస్తాయి. రాష్ట్రానికి రాయల్టీ రూపంలో ఆదాయం వస్తుంది. సింగరేణి మనుగడ దృష్ట్యా ఇకపై ఎక్కడ బొగ్గు గనుల వేలం జరిగినా పాల్గొనాలని నిర్ణయించాం.'అని భట్టి చెప్పారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ బొగ్గు గనుల వేలంలో పాల్గొంటే కలిగే లాభాలు, పాల్గొనకపోవడం కారణంగా జరిగే నష్టాలు, ఇతర రాష్ట్రాల్లో గనుల వేలం జరిగిన తీరును గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

### త్వరలోనే బంగారం అన్వేషణ

సింగరేణి వ్యాపార విస్తరణలో భాగంగా కర్ణాటక రాష్ట్రంలో రాగి, బంగారం తవ్వకాల లైసెన్స్‌ను సింగరేణి సంస్థ సాధించిందని భట్టి చెప్పారు. రాయచూర్, దేవదుర్గ్ బెల్టు లో రాగి, బంగారం బ్లాకులను వేలంలో దక్కించుకున్నా మని తెలిపారు. త్వరలోనే అన్వేషణ పనులు ప్రారంభిస్తా మన్నారు. ఈ ప్రాంతంలో భవిష్యత్‌లో జరిగే రాగి, బంగారం తవ్వకాలకు 37.75 శాతం రాయల్టీ వస్తుందని, ఇది సింగరేణి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని వెల్లడించారు. సింగరేణి గ్లోబల్ పేరుతో ఖనిజ రంగంలోకి థర్మల్, సోలార్, గ్రీన్ ఎనర్జీ రంగాలపై సింగరేణి దృష్టి సారించిందని భట్టి అన్నారు. దేశంలోనే కాక ప్రపంచంలో ఎక్కడ విలువైన ఖనిజాల వేలం జరిగినా పాల్గొనాలని, ఇందుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇచ్చేందుకు ఓ కన్సల్టెంట్ కమిటీని నియమించినట్టు ఆయన చెప్పారు. గ్రీన్‌హైడ్రోజన్ పై కూడా దృష్టి సారించి సింగరేణి పనిచేస్తుందని, సింగరేణి గ్లోబల్ పేరుతో విలువైన ఖనిజాల రంగంలోకి ప్రవేశిస్తామని ఆయన వెల్లడించారు సింగరేణి సీఎండీ బలరాం మాట్లాడుతూ భవిష్యత్‌లో జరిగే వేలంలో పాల్గొని కొత్త బ్లాకులు సాధించడం ద్వారా సంస్థ మనుగడకు ఇబ్బంది ఉండదన్నారు. ఈ దిశలో నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతున్నామన్నారు.

# మెడికల్ కాలేజీలపై జగన్ అబద్ధాలు చెబుతున్నారు

ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలోనే ముందుకు వెళుతున్నామని, దీనివల్ల ఎవరికీ అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. నిర్వహణ బాధ్యతలు పూర్తిగా ప్రభుత్వానివే ఉంటాయని, వైద్య విద్యార్థులకు గానీ, రోగులకు గానీ ఎలాంటి ఇబ్బంది రానివ్వబోమని తేల్చి చెప్పారు. ఈ విషయంలో ఎవరు బెదిరించినా భయపడే పరిస్థితి లేదని, ప్రభుత్వం తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా చంద్రబాబు వైసీపీ అధినేత జగన్ పై మండిపడ్డారు. మెడికల్ కాలేజీలు నిర్మించకుండానే, అన్నీ పూర్తి చేశామని జగన్ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, ప్రభుత్వ విధానాలపై స్పష్టత ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి మార్గంలో పయనిస్తోందని, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు.గత ప్రభుత్వ పాలనను విమర్శిస్తూనే, తమ హయాంలో జరిగిన అభివృద్ధిని చంద్రబాబు గుర్తుచేశారు. "ఒకప్పుడు రాయలసీమలో పదేళ్లలో ఎనిమిదేళ్లు కరవు ఉండేది. దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లాను మేం అభివృద్ధి చేసి చూపించాం. నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపరచడం, హార్టికల్చర్‌ను ప్రోత్సహించడం వల్లే ఇవాళ ఆ జిల్లా జీఎస్‌డీపీలో గోదావరి జిల్లాలను మించిపోయింది" అని వివరించారు. కేవలం వృథాగా పోయే నీటిని మాత్రమే బనకచర్ల కాలువలకు వినియోగిస్తామని కూడా ఆయన స్పష్టం చేశారు.పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన వెలిగొండ ప్రాజెక్టుపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. నిర్దిష్ట చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. తాను ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే ఏడాది జూన్‌కు తొలిదశ పనులు పూర్తిచేసి నీరు ఇవ్వాల్సిందేనని గురువారం ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షలో స్పష్టం చేశారు. లక్ష్యానికి అనుగుణంగా పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేసమయంలో నిర్ణీత గడువులోపు పనుల పూర్తి, పునరావాస చర్యలకు అవసరమైన నిధులపై అధికారులకు భరోసా ఇచ్చారు.తాజా అంచనాల ప్రకారం వెలిగొండ ప్రాజెక్టు వ్యయ అంచనా సుమారు రూ.10వేల కోట్లకు చేరుతుండగా అందుకనుగుణంగా ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలోని పశ్చిమ ప్రాంతంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఫోకస్ చేశారు. అందులో భాగంగా ఆ ప్రాంతానికి అత్యంత కీలకమైన వెలిగొండ పూర్తిపై పలు సందర్భాలలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులకు భరోసా ఇస్తున్న సీఎం.. అందుకు అవసరమైన చర్యలపై సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రాంతానికి వచ్చినప్పుడు, ఇతర సందర్భాలలోనూ 2026 జూన్ నాటికి వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ పూర్తిచేసి నీరివ్వనున్నట్లు సీఎం ప్రకటించి ఉన్నారు. ఆ మాటకు కట్టుబడి ఉన్నానని, తదనుగుణంగా పనులు పూర్తి చేయాల్సిందేనని మరోసారి ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ప్రాజెక్టు పనులపై గురు వారం సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష చేశారు. అందులో వెలిగొండ ప్రాజెక్టుపై లోతుగా సమీక్షించారు. రాష్ట్రస్థాయి జలవనరుల శాఖ ఉన్నతాధికారులతోపాటు ఇక్కడి నుంచి ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ శ్యాంప్రసాద్, ఎస్ఈ అబూత్ ఆలీంలు పాల్గొన్నారు. ఇప్పటివరకు ప్రాజెక్టుకు సుమారు రూ.6వేల కోట్ల వరకు వెచ్చించారు. టన్నెళ్ల తవ్వకాలు, డ్యాంల నిర్మాణాలు, ప్రధాన కాలువల తవ్వకాలు, హెడ్ రెగ్యులేటరీ నిర్మాణం తదితర అనేక పనులు జరిగాయి. కాగా సీఎం ఆదేశాల మేరకు వచ్చే జూన్‌కు తొలిదశ పనులు పూర్తిచేసి లక్షా 19వేల ఎకరాలకు సాగునీరు, 8లక్షల మందికి తాగునీరు ఇవ్వాలంటే సుమారు రూ.2,059 కోట్లు నిధులు అవసరమని ఆ సమీక్షలో అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అందులో ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు సంబంధించి రూ.456 కోట్లు పనులకు ఆర్థికశాఖ నుంచి అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు.ఆయా ప్యాకేజీల వారీగా నిధులు ఇచ్చేందుకు సమీక్షా సమావేశంలో అధికారులకు సీఎం చంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారు. ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్న అనుమతులు తక్షణం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సీఎంవో అధికారులను ఆదేశించిన ఆయన పునరావాస చర్యలకు అవసరమైన నిధులను తాను చూసుకుంటానన్నారు.

# జగన్ మళ్లీ సీఎం అయితే.. పాలన అమరావతి నుంచే

రాజధాని విషయంలో వైసీపీ తన వైఖరిని స్పష్టం చేసింది. భవిష్యత్తులో వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమరావతి నుంచే పరిపాలన సాగిస్తారని ఆ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. విశాఖపట్నం వెళ్లే ఆలోచన లేదని, అమరావతే రాష్ట్ర రాజధానిగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నిన్న మంగళగిరిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డితో కలిసి సజ్జల ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.గతంలో మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకురావడానికి గల కారణాలను సజ్జల వివరించారు. "అమరావతి నిర్మాణానికి సుమారు లక్ష కోట్ల రూపాయలు ఖర్చవుతుందని చంద్రబాబే చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అంత పెద్ద మొత్తంలో భారం మోయలేదనే ఉద్దేశంతోనే జగన్ మూడు రాజధానుల ఆలోచన చేశారు. అందులో అమరావతి కూడా ఒకటి" అని ఆయన పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో గెలిచి ఉంటే జగన్ తప్పకుండా విశాఖ నుంచే పాలించేవారని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. ఈ విషయంపై ఇటీవల జరిగిన మీడియా సమావేశంలో జగనే స్వయంగా స్పష్టత ఇచ్చారని గుర్తుచేశారు.2019కి ముందు జగన్‌కు మూడు రాజధానుల ఆలోచన లేదని సజ్జల తెలిపారు. రాజధానికి ప్రభుత్వ భూమి అయితే మంచిదని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో చెప్పారని, అందుకే ఆయన ఇక్కడ ఇల్లు కూడా కట్టుకున్నారని అన్నారు. అమరావతిలో కొత్తగా భవనాలు నిర్మించాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం ఉన్న సచివాలయం పరిపాలనకు సరిపోతుందని అభిప్రాయపడ్డారు. గుంటూరు, విజయవాడ, మచిలీపట్నం కలిపి ఒక మెగా సిటీగా అభివృద్ధి చేస్తే చాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వంపై సజ్జల విమర్శలు చేశారు. తమ పార్టీ నాయకులపై ఉద్దేశపూర్వకంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తామనే విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని, వారికి కచ్చితంగా హెచ్చరికలు ఇవ్వాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. శుక్రవారం మంగళగిరిలో జరిగిన 'వే2న్యూస్' కాంక్లేవ్‌లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డితో కలిసి సజ్జల పాల్గొన్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంపై వైసీపీ తమ వైఖరిని మరోసారి స్పష్టం చేసింది. అమరావతిని ప్రస్తుత ప్రదేశంలో నిర్మించడం రాష్ట్రానికి ఆర్థికంగా పెనుభారమని, ఇది ఆచరణ సాధ్యం కాదని పేర్కొంది. దీనికి బదులుగా, విజయవాడ-గుంటూరు నగరాల మధ్య రాజధానిని నిర్మిస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందని, శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వానికి కీలక సూచన చేసింది.వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ, అమరావతి నిర్మాణంపై చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును విమర్శించారు. "అమరావతి ప్రాంతం నదీ గర్భంలా ఉంది. అక్కడ భవనాలు కట్టాలంటే పునాదుల కోసమే వందల అడుగుల లోతుకు వెళ్లాలి. దీనివల్ల నిర్మాణం ఖర్చు తలకు మించిన భారంగా మారి, రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెడుతుంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు తన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రాష్ట్రాన్ని పణంగా పెట్టారని ఆరోపించారు.ఈ ఆర్థిక భారం నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకే జగన్ ఆచరణాత్మకమైన సలహా ఇస్తున్నారని సజ్జల తెలిపారు. "విజయవాడ-గుంటూరు మధ్య రాజధానిని నిర్మిస్తే ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. మచిలీపట్నం పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానం వల్ల ఆ ప్రాంతం ఒక మహానగరంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది" అని ఆయన వివరించారు.ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవికంగా ఆలోచించి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేయకుండా ఈ పరిష్కారాన్ని స్వీకరించాలని సజ్జల కోరారు. ప్రభుత్వం మొండిగా ముందుకు వెళితే, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం మళ్లీ కొత్త ఆలోచనలు చేయాల్సి వస్తుందని, వికేంద్రీకరణ వంటివి మరో రూపంలో తెరపైకి వచ్చే అవకాశం ఉంటుందని పరోక్షంగా హెచ్చరించారు. రాజధాని భవిష్యత్తుపై తుది నిర్ణయం చంద్రబాబు చేతుల్లోనే ఉందని... రాష్ట్రాన్ని కాపాడతారో, లేదో ఆయనే తేల్చుకోవాలని సజ్జల వ్యాఖ్యానించారు.అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామ ర్శించారు హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత పీఎం ఆ రాష్ట్రానికి వెళ్లారు.ఈ సందర్భంగా శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది.

# ఈ ఖరీఫ్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతులు పండించిన ప్రతి గింజకూ మద్దతు ధర కల్పించి, 48 గంటల్లోనే చెల్లింపులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.కాకినాడ కలెక్టరేట్‌లో 5 జిల్లాల అధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. కాకినాడ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రణాళికపై చర్చించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్, వీసీ ఎండీ డా. మనజీర్ జిలాని సమూన్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, గత ఖరీఫ్, రబీ సీజన్లలో 7.67 లక్షల మంది రైతుల నుంచి రూ.12,557 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేశామని గుర్తుచేశారు. గత ప్రభుత్వం రైతులకు బకాయి పెట్టిన రూ.1,674 కోట్లను కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెల్లించిందని తెలిపారు. ఈసారి పంటలు ముందుగా కోతకు వస్తున్నందున, అక్టోబర్ రెండో వారం నుంచే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. గోనె సంచులు, రవాణా వంటి సమస్యలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్దేశించిన 50 లక్షల టన్నుల లక్ష్యంలో, కేవలం ఉమ్మడి గోదావరి జిల్లాల నుంచే 19.50 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించనున్నట్లు మనోహర్ వివరించారు. కేంద్ర ప్రభుత్వం సాధారణ రకం వరికి రూ.2,369, 'ఏ' గ్రేడ్ రకానికి రూ.2,389 మద్దతు ధర ప్రకటించిందని ఆయన తెలిపారు. పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు సన్న రకాల ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.సేకరణ ప్రక్రియలో పారదర్శకత కోసం 'ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం' అనే ఆన్‌లైన్ పోర్టల్‌ను తీసుకొచ్చినట్లు అధికారులు వివరించారు. ఈ ఖరీఫ్ నుంచి మిల్లర్ల నుంచి బ్యాంకు గ్యారెంటీలను కూడా ఆన్‌లైన్‌లోనే సేకరిస్తామని మంత్రి తెలిపారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని 1,234 రైతు సేవా కేంద్రాలను, 691 రైస్ మిల్లులను అనుసంధానం చేసి సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహిస్తామని అధికారులు మంత్రికి వివరించారు.విమర్శలు గుప్పిస్తున్నాయి.కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.మణిపూర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరమన్నారు. భారత్‌లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు.ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఆయిజోల్ కేంద్రంగా రూ.8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్‌ను ప్రారంభించారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపూర్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది.భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆ రోజు మణిపూర్ లో పర్యటించనున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఆ రాష్ట్రంలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

# 'వదిలే ప్రసక్తే లేదు.. సీబీఐకి కంప్లైంట్ చేస్తా'

సింగరేణి లో అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోందని జోస్యం చెప్పారు. అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పార్టీ అని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి కాంట్రాక్ట్‌లో 25 శాతం అవినీతి జరుగుతోందని ఆరోపణలు చేశారు. దాంట్లో 10 శాతం వాటా కాంగ్రెస్ పెద్దలకు వెళ్తోందని అన్నారు. సింగరేణిలో అవినీతిని ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించం.. అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం, సీఎంలను డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే తామే సీబీఐకి, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామని ప్రకటన చేశారు.త్వరలోనే జరగబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల విశ్వాసం పొంది హెచ్ఎంఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హెచ్ఎంఎస్‌లో గౌరవాధ్యక్షురాలిగా నన్ను ఎన్నుకున్నారు.. మీరిచ్చిన గౌరవాన్ని కాపాడుకుంటూ కార్మికుల బాగు కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. 'టీబీజీకేఎస్ అనేది మొన్న ఎన్నికల్లో పోటీనే చేయలేదు. గుర్తింపు సంఘం అనుకుంటున్న వాళ్లు వాపును చూసి బలుపు అనుకుంటున్నారు.. నిజానికి సింగరేణి ఎన్నికల్లో వాళ్లకు గెలిచే అంతా సీన్ లేదు. అప్పుడు ఉన్న పొలిటికల్ సిచ్యువేషన్ కారణంగా ఆ పరిస్థితి వచ్చింది. సింగరేణిలో ఇప్పుడున్న ఎర్రజెండా కాకుండా మరొక జెండా ముందుకు రాబోతోంది. హెచ్ఎంఎస్, జాగృతి సంస్థలు మొత్తం 40 వేల మంది సింగరేణి కార్మికుల కోసం పనిచేస్తాయి. సింగరేణిలో పనిచేయడమంటేనే ఎంతో రిస్క్‌తో కూడుకున్నది. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా సరే వారికి పూర్తి స్థాయిలో భద్రత ఉండదు. ముఖ్యంగా కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌ను మనుషులే కాదన్నట్లుగా చూస్తున్నారు. అలాంటి వారికి మేము అండగా ఉంటామని కవిత భరోసా ఇచ్చారు.సింగరేణి సంస్థ లాభాల్లో కార్మికులకు 35 శాతానికిపైగా వాటా ఇవ్వాలని, దసరాకు ముందే బోనస్ కార్మికులకు అందజేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్, కార్మిక నాయకులు, కార్మిక కుటుంబాలతో సింగరేణి సీఎండీ బలరాం నాయక్‌ను కలిసి పలు సమస్యలపై మెమోరాండం ఇచ్చారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. అలియాస్ పేర్లతో ఉద్యోగంలో చేరిన నలుగురు కార్మికులను డిస్మిస్ చేయడం దారుణమని.. వారికి ఉద్యోగాలు తిరిగి ఇవ్వాలని కోరారు.మెడికల్ బోర్డు వల్ల నష్టపోయిన 54 మంది కార్మికుల వారసుల కోసం రీ మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే గతంలో మాదిరిగా నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలని కోరారు. పదో తరగతి పాస్ కాలేదనే సాకుతో పెండింగులో పెట్టిన ఉద్యోగాలను వెంటనే ఇవ్వాలని.. ఎలాంటి చదువు లేకున్నా డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు.పెండింగ్‌లో ఉన్న క్లరికల్ పరీక్ష నిర్వహించాలని.. పరీక్షకు సిద్ధం అయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని అన్నారు. సీజీహెచ్ఎస్ పాలసీ అమలు చేసి కార్మికులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు.

అఖండ భూమి

సోమవారం 15-09-2025

# కనకదుర్గ కాళిమాత ఆలయ కమిటీ సభ్యురాలి పై దాడిచేసి సందీప్ మహారాజ్...





**రంగారెడ్డి సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మియాపూర్ కనకదుర్గ కాళిమాత ఆలయ కమిటీ సభ్యురాలు రేకమ్మ తెలిపారు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, సమాచారం ప్రకారం ఆలయనిర్మాణ సమయం నుండి ఆలయం లోపల పరిసర ప్రాంతంలో పూజసామాగ్రి షాప్ తాను నిర్వహించడం జరుగుతుందని, గత కొంత కాలంగా ఆలయంలో జరుగుతున్న అవకతవకాలపై హుండీ ఆదాయం విషయంలో జరిగిన అవకతవకాలపై ఈమధ్య కాలంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మియాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి కోర్టు ద్వారా ఇంజెంక్షన్ ఆదేశాలు పొందడం జరిగిందని. అయినప్పటికీ కోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ నిన్న సందీప్ మహారాజ్ అనే వ్యక్తి ఆయన అనుచరులతో ఆలయానికి సంబందించిన అకౌంట్ కు సంబందించిన బ్యానర్లను చింపడంతో పాటు ఆదివారం సందీప్ మహారాజ్ అతని అనుచరులు కటిక సాయి, శివరాజ్ ముదిరాజ్ లు మహిళ అనికూడా చూడకుండా అసభ్య పదజాలంతో నన్ను తిడుతూ దాడిచేయడంతో మియాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని రేకమ్మ తెలియచేశారు

# రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక...









**ఆలేరు సెప్టెంబర్ 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ కార్యాలయం ఆవరణలో జరిగిన 35వ సబ్ జూనియర్ బాల, బాలికల కబడ్డీ జిల్లా క్రీడాకారుల ఎంపిక యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రీడలలో జిల్లా నలుమూలల నుండి బాల, బాలికలు 190 మంది హాజరయ్యారు. ఈ క్రీడలను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. ప్రభుత్వపరంగ క్రీడాకారులకు ఎంతో ప్రాధాన్యత, ప్రోత్సాహకాలు అందుతున్నాయని తెలిపారు. పట్టణంలోని క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. క్రీడాకారులు క్రీడలతో పాటు విద్యలను తమ నైపుణ్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఎంపికైన జిల్లా క్రీడాకారులు సెప్టెంబర్ 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా మున్సికల్ పట్టణంలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలో పాల్గొంటారని జిల్లా కమిటీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య చెప్పారు. ఈ ఎంపికలో వ్యాయామ ఉపాధ్యాయులు గంధ మల్ల కుమార్, సింగం విజయ్, గడసంతుల మధుసూదన్, వెంకటరమణ, మా దాస్ జోసెఫ్, మోత్కూరు యాదయ్య, శ్రీలత, పల్లె రమేష్ రెడ్డి, అచ్చిన సురేందర్, మరాఠీ లింగస్వామి, పూల చంద్రకుమార్, యాట సందీప్, బర్మా మనోహర్, ప్రతాప్, కరుణాకర్, వెంకటేష్, పరశురాములు, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పూల సూర్యకుమార్, రాహుల్, మాధవ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు....

# సరస్వతి విద్యార్థి నీ మెమొంటో తో సత్కరించిన కామారెడ్డి ఎల్లారెడ్డి ఎమ్మెల్యేలు



**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల్ గ్రామానికి చెందిన విద్యార్థి ఈరోజు ఇంత గొప్ప అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తల్లిదండ్రులు బంధువులు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఒక చిన్న పల్లెటూర్లో పుట్టి రాష్ట్రస్థాయికి ఎదిగిన విద్యార్థిని పలు సంఘాలు అభినందనలు తెలియజేశారు భవిష్యత్తులో ఇంకా ఎదిగి గ్రామానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని మేము ఆశిస్తున్నామని పలువురు దీవెన తెలియజేశారు శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో గత 3రోజులుగా కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి గణిత సాంస్కృతిక విజ్ఞాన మేళా లో రాష్ట్ర స్థాయిలో రెండవ బహుమతి సాధించిన బెజ్జోర గ్రామానికి చెందిన మేళ్ల శ్రీఆధ్య( సన్నాఫ్ ) శ్రీనివాస్... కామారెడ్డి ఎమ్మెల్యే కె. వెంకటరమణ రెడ్డి మరియు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు గారి చేతుల మీదుగా మెమోంటో మరియు ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది భీంగల్ సరస్వతి పాఠశాల రెస్పాండెంట్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందనలు తెలియజేశారు అభినందనలు తెలిపిన వారిలో బంధువులు గ్రామ ప్రజలు మేధావులు మంచిగా చదివి ఎన్నో అవార్డు తీసుకొని పాఠశాల పేరు దేశం పేరు నిలబెట్టుకోవాలని మేము ఆశిస్తున్నామని తెలియజేశారు

# కట్టు కాలువ మరమ్మత్తులను పరిశీలించిన కాంగ్రెస్ అధ్యక్షులు



**ఆలేరు సెప్టెంబర్ 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో కట్టు కాలువ పనులను చేపట్టాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాలతో చేపడుతున్న కట్టు కాలువ పనులను ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం విజయేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని యంత్రాల నిర్వాహకులను కోరారు....

# నందకుమార్ యాదవ్ నివాసానికి విచ్చేసిన బండారు దత్తాత్రేయ



**రంగారెడ్డి సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ నందకుమాకుమార్ యాదవ్ సతీమణి అనురాధ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసుకున్న కేంద్ర మాజీ మంత్రి, హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ పెద్దలు బండారు దత్తాత్రేయ శేరిలింగంపల్లి రేయిన్ ట్రీ అబాడ్ లోని నందకుమార్ యాదవ్ ఇంటికి వచ్చి పరామర్శించారు. అనురాధ త్వరగా కోలువాలని భగవంతున్ని ప్రార్ధిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, నాయకులు రాఘవేందర్ రావు, శాంతిభూషణ్ రెడ్డి, విజయలక్ష్మి, రమణీయమ్మ, రాధ మూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు

# పాలక ప్రభుత్వాల విధానాలపై ఉద్యమించాలి

## సిపిఎం నాయకుల పిలుపు....



**భువనగిరి సెప్టెంబర్ 14. (అఖండ భూమి న్యూస్):** పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసి, ప్రజా పోరాటాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్, రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ లు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో గల జి.ఎన్.పి ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శిక్షణ తరగతుల ప్రారంభానికి ముందు సిపిఎం పార్టీ జెండాను సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులం, మతం పేరుతో మతోన్మాద రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వాల తరహాలోనే పరిపాలన కొనసాగిస్తూ, అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్లో రైతాంగానికి సరిపడా యూరియాను అందించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు పోటీపడి అన్యాయం చేస్తున్నాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్న పాలక ప్రభుత్వ విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసి, ప్రజా ఉద్యమాలను నిర్వహించి, తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్, అన్నంపట్ల కృష్ణ, మండల నాయకులు అబ్దుల్లాపురం వెంకటేష్, బొల్లెపల్లి లీల, సిలివేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, మోటె ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, మద్యపురం బాల నరసింహ, కళ్లెం లక్ష్మీ నరసయ్య, అలాజిపురం గ్రామ శాఖ కార్యదర్శిలు ఎదునూరి వెంకటేష్, కదారి కృష్ణ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**మోటకొండూర్ సెప్టెంబర్ 14. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ పాఠశాలలలో, రైతు వేదికలలో పారిశుద్ధ్య పనులు చేయించడం సరికాదని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పైల్ల గణపతి రెడ్డి, రాష్ట్ర శ్రామిక మహిళ కన్వీనర్ పొట్ట యాదమ్మలు అన్నారు. ఆదివారం నాడు మోటకొండూర్ మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల మండల మూడో మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు అధ్యక్షులుగా గోసంగి పరమేశ్వర్ సిఐటియు జండాను ఆవిష్కరించి అధ్యక్షత వహించారు. ఈ మహాసభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, రైతు వేదికలలో గ్రామపంచాయతీ కార్మికులతో పని చేయించడం ఎంత మాత్రం సరికాదని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఇప్పటికే బహుళ పని విధానాల వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ పనులు, మంచినీటి సరఫరా, మురుగు కాలువలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, ప్రకృతి వనాల పనులను నిర్వహించడానికి ఇప్పటికే కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వం నేటికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కార్మికుల కోసం అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చి, నేటికీ కనీస వేతనం పెంచలేని దుస్థితిలో ఉందని అన్నారు. ప్రస్తుతం అందిస్తున్న తొమ్మిది వేల రూపాయల కనీస వేతనం గత ప్రభుత్వం చేసింది తప్ప, ప్రస్తుత ప్రభుత్వ రూపాయి కూడా పెంచలేదని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీ కార్మికులకు 26వేల రూపాయల కనీస వేతనం నిర్ణయించి, అమలు చేస్తూ, శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ట్రాక్టర్ డ్రైవర్లకు ప్రభుత్వం ఇన్సూరెన్స్, లైసెన్సులు అందించి, అదనంగా గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను, ఇంటి స్థలాలను కేటాయించి, వారి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. నాలుగు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు లేక అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు నెలల వేతనాలను తక్షణమే అందించి, పాత కేటగిరీలను కొనసాగిస్తూ, బహుళ పని విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్లో పేరు లేని వారందరినీ ఆన్లైన్ లో చేర్పించేందుకు ప్రభుత్వం అధికారులకు సూచించాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వరయ్య, సిఐటియు మండల కన్వీనర్ వడ్డెబోయిన మహేందర్, గ్రామపంచాయతీ మండల కార్యదర్శి బోగారం వీరస్వామి, బుగ్గ శ్రీశైలం, మారబోయిన అశోక్, అమ్మనబోలు యాదయ్య, బోట్ల గణేష్, క్యాసగల్ల రవి, భువనగిరి వెంకటయ్య, కందుల సుదర్శన్, శ్రీకాంత్, విట్టల్ సర్వయ్య, బిక్షపతి, నరసింహ, పెద్దలు, అరుణ, చంద్రమ్మ, ఎల్లమ్మ, ఉపేంద్ర, లక్ష్మీనరసింహ, బాబు, కృపాకర్, మైసయ్య, అంజయ్య, లావణ్య, లలిత, జహంగీర్, యాదయ్య, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు....

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత...



**తుర్కపల్లి సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలంలోని మోతీరామ్ తండా గ్రామపంచాయతీ మధిర గ్రామం అయిన గోకుల గుట్ట తండా కు చెందిన ధరావత్ సత్తెమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తలుచుకున్న బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరవత్ సురేష్ నాయక్, బానోతు వినోద్ నాయక్, ధరావత్ విజయ్ నాయక్, బానోతు తిరుపత్ నాయక్, ధరావత్ మైపాల్ నాయక్, సత్తెమ్మ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ....



**ఆలేరు సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మున్సిపాలిటీ పర్సనల్ 9, 12 వార్డులకు చెందిన కంకల నాగమ్మ, ఆలేటి యాదమ్మ, ఎమ్మె నరసింహ లు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్, ఎగ్గిడి శ్రీశైలం, మొర్తాల మోహన్ రెడ్డి, బాల్దే రాములు, జెట్ట సిద్దులు, బండ శ్రీనివాస్, దడిగే అనిల్, పేరబోయిన కృష్ణ, జూకంటి సంపత్, వెల్ల నవీన్, జల్లి నాగరాజు, మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ జావిద్, మొరిగాడి సాయి, గడ్డమీది సాయి, రేగు ఉపేందర్, ఎమ్మె సాయిలు, కాసుల భాస్కర్, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# శాంతి స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ క్రీడాకారులకు సన్మానం...



**భువనగిరి సెప్టెంబర్ 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన శాంతి స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు సీనియర్ క్రీడాకారులు శ్రీనివాస్, గజ్జి ఐలయ్యలను ఘనంగా సన్మానించారు. అనంతరం అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ గూడూరు శ్రీనివాస్ యాదాద్రి భువనగిరి జిల్లా నుండి సివిల్ సర్వీస్ పోటీలలో పాల్గొని డిస్కస్ త్రో లో బంగారు పతకం సాధించారని తెలిపారు. గజ్జి ఐలయ్య మోడల్ పాఠశాల లోతుకుంట వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ, వలిగొండ మండల ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్నారని చెప్పారు. బంగారు పతకం సాధించిన శ్రీనివాస్, ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్న ఐలయ్యలను సన్మానించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు బోదాసు పాండురంగం, ఎండి యూసుఫ్, కాంబోజు అనిల్ కుమార్, మామిళ్ళ కుమార్, మాటూరి వినోద్, మాదాసు వినోద్, జేగిని నవీన్, తదితరులు పాల్గొన్నారు....

# ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం...



## రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో మైనారిటీ ఫంక్షనాల్లో ముస్లిం వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగిందని ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు గయాజుద్దీన్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు,జమీల్ లు మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని లేవని రక్తదానం పట్ల అపోహలను విడనాడి రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.మహమ్మద్ ప్రవక్త బోధించిన నీతి న్యాయం ధర్మం సమాజ సేవ అనే సూత్రాలను నిజజీవితంలో పాటించి సన్మార్గంలో నడవాలని అన్నారు సేవా మార్గంతోనే మానవ జీవితానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు.రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు గయాజుద్దీన్ మరియు కమిటీ సభ్యులు అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ శిబిరంలో 22 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యకులు ముక్రం, సయ్యద్ మీర్,అజీజ్ రెహమాన్,అహ్మద్ పాషా,కమిటీ సభ్యులు,ముస్లిం యువత పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల జోలికి వస్తే లంబాడీల సత్తా చూపిస్తాం

## అనిల్ నాయక్ - ( లంబాడి ఐక్యవేదిక యూత్ ఇంచార్జి కామారెడ్డి జిల్లా)..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కొంతమంది ఆదివాసీ నాయకులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం సరికాదని ఆదివారం లికామారెడ్డి జిల్లా లంబాడీ ఐక్యవేదిక యూత్ ఇన్చార్జి అనిల్ నాయక్ ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆదివాసి నాయకులు స్వలాభం కోసం గిరిజనుల మధ్య తగాదాలు పెట్టొద్దని సూచించారు. బంజారా నాయకుల మీద చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలన్నారు. బంజారాలు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. తొలగించాలన్న ఆలోచన మానుకోవాలని హెచ్చరించారు. రాజ్యాంగం కల్పించే న్యాయమైన హక్కుల కోసం లంబాడీలు కట్టుబడి తన ఆకులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. లంబాడి హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సామాజిక మాధ్యమాల్లో అందర్నీ ఆకట్టుకుంటున్న దోమకొండ మోడల్..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన ఒక యువకుడు సామాజిక మాధ్యమాల్లో నిత్యం కనిపిస్తూ అందరిని ఆకట్టుకుంటున్నాడు. దోమకొండ మండల కేంద్రానికి చెందిన చెప్పాల రాజు (అలియాస్ దోమకొండ మోడల్) ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ యూట్యూబ్లలో ప్రతిరోజు సామాజిక మాధ్యమాల్లో తన అవలీల ప్రచారాలతో అందరినీ ఆకట్టుకుంటూ ఎంతో మంది అభిమానులను తనదైన శైలిలో ఆకట్టుకుంటున్నారు. వేలాదిమంది కామారెడ్డి జిల్లాలోనే కాకుండా తెలుగు రాష్ట్రాలలో సైతం అందర్నీ ఆకట్టుకుంటున్నారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన యువకుడు చదువు అంతంత మాత్రమే అయినా సినిమాలంటే మక్కువతో తన ప్రతిభను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఉద్దేశంతో కూలి పనిచేసి ఒక మొబైల్ ఖరీదు చేశారు. చిన్నాచితక పనులు చేస్తూనే తనదైన శైలిలో పాటలు ఆటలతోపాటు తన పవర్ ఫుల్ పాత్రలతో రీల్ చేస్తూ అందర్నీ ఆకట్టుకొని ఎంతోమంది అభిమానుల్ని ఆకర్షిస్తున్నాడు. కామారెడ్డి జిల్లాలో దోమకొండ మోడల్ పేరుగా పిలవబడే చెప్పాల రాజు పలు దుకాణాల ప్రారంభోత్సవాలకు మంచి ప్రచారం చేస్తూ అతి కొంత కాలంలోనే చాలామంది అభిమానుల్ని సంపాదించుకున్నాడు. ప్రస్తుతం టాలీవుడ్ నుండి ఆఫర్లు వస్తున్నాయి. వివిధ యూట్యూబ్ ఛానల్, సామాజిక మాధ్యమాల్లో మరిన్ని పాత్రలు కోసం దోమకొండ మాడల్ ను సంప్రదిస్తున్నారు.

# యూరియాను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి



**చండూరు మండలం సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** చండూరు పోలీస్ స్టేషన్లో శనివారం ఫర్టిలైజర్ డీలర్ల సమావేశం నిర్వహించారు. సీఐ ఆదిరెడ్డి మాట్లాడుతూ.. రైతులకు యూరియాను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఆదేశించారు. అక్రమంగా యూరియాను నిల్వ చేసి, కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చండూరు ఎస్సై వెంకన్న, ఏడీఏ వేణుగోపాల్తో పాటు పలువురు మండల ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

# డాక్టర్,బూర నర్సయ్య గౌడ్ కు ఘన సత్కారం...



**హైదరాబాద్ సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** శనివారం చండూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమంలో : వడ్డేపల్లి గోపాల్ గౌడ్, పందుల సత్యం గౌడ్,గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు,

అఖండ భూమి



# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన సదాశివనగర్, రాజంపేట్, రామారెడ్డి , తడ్వాయి మండలాల నుంచి వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు మొత్తం 53 మందికి రూ.17,57,500/ విలువైన లిలిముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో విజయవంతంగా చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:** “ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య రంగంలో అండగా నిలబడడం ఎంతో సంతృప్తికరమైన విషయం. ఇప్పటి వరకు అత్యధికంగా సీఎంఆర్ఎఫ్ , ఎల్ ఓ సి చెక్కులు పంపిణీ చేయడంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందన్న విషయాన్ని గర్వంగా చెప్పగలగడం ఆనందంగా ఉంది” అని ఆయన అన్నారు. ప్రభుత్వంచే అందే సహాయం ప్రతి ఒక్కరికి సమర్థంగా అందేలా, ప్రత్యేకంగా నియమించబడిన టీమ్ 24/7 పని చేస్తోంది అని వెల్లడించారు. వైద్య అవసరాలకు ఎవరైనా సాయం కావాలంటే, ఎల్లప్పుడూ తన సహాయం అందుబాటులో ఉంటుంది అని హామీ ఇచ్చారు. “ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సహాయ పథకాలు ఎన్నో కుటుంబాలకు జీవనాధారంగా మారుతున్నాయి. అవసరమైన ప్రతి ఒక్కరికీ సరైన సమయంలో, సరైన విధంగా సహాయం అందించడమే మా బాధ్యతగా భావిస్తున్నాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు భారీగా పాల్గొన్నారు.

# పిట్లం పోలీసులు హత్య కేసు చేదన

- సేవ చేయలేక, ఇంట్లో దుర్వాసన వస్తుందనీ కన్నతల్లిని హత్య చేసిన కుమారుడు
- హత్యకు సహకరించిన వ్యక్తి అరెస్టు , రిమాండ్‌కు తరలింపు
- నేరం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ పోలీసుల నుంచి తప్పించుకోలేరు

– జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** సమాజంలో రోజురోజుకు మానవత్వ విలువలు మంట కలుస్తున్నాయి ఒక తల్లి తన పిల్లలు మల మూత్ర విసర్జనాలు చేసిన ఎంత అల్లరి చేసినా భరిస్తూ వారిని పెంచి పెద్ద చేస్తుంది పిల్లలు మాత్రం పెద్దయిన తర్వాత తల్లిదండ్రులకు సేవ చేయలేక అనాథ ఆశ్రమాల్లో వదిలివేయడం లేదా సేవ చేయలేక మలమూత్ర విసర్జనలు వెళితే దుర్వాసన వస్తుందని కన్న తల్లిదండ్రులని హత్యలు చేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి. అలాంటి సంఘటన కామారెడ్డి జిల్లా పిట్లం మండలం బొర్లం గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం బాన్సువాడ సిఐ తెలిపిన వివరాల ప్రకారం 11.మధ్యాహ్నం సుమారు 3:00 గంటల సమయంలో బొల్లక్ పల్లి గ్రామ శివారులోని మంజీరా నదిలో గుర్తు తెలియని మహిళ (వయస్సు సుమారు 70-75 సంవత్సరాలు) శవం కనిపించింది. ఈ విషయం పై బొర్లం గ్రామపంచాయతీ కార్యదర్శి గంగుల శివాజీ ఫిర్యాదు మేరకు పిట్లం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా గుర్తు తెలియని మహిళ శవం ఫోటోలను సీసీ కెమెరా ఫుటేజీలు సేకరించి, వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియాలో షేర్ చేసి సమాచారాన్ని అందరికీ చేరేలా చేశారు. తేదీ 12.09.2025 నా ఉదయం సుమారు 6 గంటలకు బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామ పెద్దలు ఒక వ్యక్తి ( ఎ - 2 సీసీఎల్ ) ని నువ్వు, ఎర్రోళ్ల బాలయ్య ఇద్దరు కలిసి సాయవ్వను ఆస్పత్రికి తీసుకెళ్లినరు కదా ఏమైనధి అని అడుగగా ధానికి అతను గ్రామ పెద్దమనుషులకు హత్య జరిగిన విధానాన్ని వివరించాడు. ఎర్రోళ్ల బాలయ్య ( 46 సంవత్సరాలు ) తన తల్లి సాయవ్వ ( 77 సంవత్సరాలు ) ఆరోగ్యం బాగాలేదని, ఇంట్లోనే పడుకున్న దగ్గర మల మూత్ర విసర్జన చేస్తున్నది, ఇంట్లో చూసుకోవడానికి ఎవరూ లేరని, ఇల్లు వాసన వస్తోందని చెప్పి తేది 08.09.2025 రాత్రి 9:00 గంటల సమయంలో తన బైక్‌పై బొల్లక్ పల్లి బ్రిడ్జి వద్దకు తీసుకెళ్లి, బ్రిడ్జ్ మీద నుండి మంజీర నదిలోకి తోసివేసి హత్య చేసినాము అని తెలిపాడు. తేది 14. న నమ్మదగిన సమాచారంపై బాన్సువాడ మండలంలోని కొయ్యగుట్ట చౌరస్తా వద్ద నిందితులు ఎ - 1 ఎర్రోళ్ల బాలయ్య , ఎ - 2 సీసీఎల్ బోర్లం నుండి కొయ్యగుట్ట కు వస్తుండగా అరెస్టు చేసి, హత్యలో ఉపయోగించిన బైక్, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఎర్రోళ్ల బాలయ్యను రిమాండ్‌కు తరలించారు. జూవేలైన్ బాలుడును జువెనేల్ అబ్జర్వేషన్ హోం కు తరలించడం జరిగిందన్నారు. హత్య కేసు చేదనలో బాన్సువాడ డిఎస్పి విటల్ రెడ్డి, పర్యవేక్షణలో బాన్సువాడ రూరల్ సీఐ తిరుపతయ్య, పిట్లం ఎస్ఐ వెంకట రావు, సిబ్బందిని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించి నేరం చేసిన వ్యక్తులు ఎవరైనా చట్టం నుండి తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ అన్నారు.

# వయసుతో సంబంధం లేకుండా ప్రాణాలు పోవడం బాధాకరం

వైద్యం వ్యాపారం కావడంతో పేదలు, వైద్యాన్ని పొందలేకపోతున్నారు....

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు....





**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 14. (అఖండభూమి న్యూస్):** ప్రజా వైద్యం అనేది సేవా దృక్పథం, లాంటి వైద్య వృత్తి నేడు వ్యాపారంగా మారడంతో పేద ప్రజలకు అందని ద్రాక్షగా మిగిలిపోయిందని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, సూర్యాపేట జిల్లా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ లు అన్నారు. ఖరీదైన వైద్యం పొందలేక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక సందర్భంలో కొందరు డాక్టర్ల వైద్య మూలంగా వయసుతో నిమిత్తం లేకుండా అర్ధాంతరంగా అనేకమంది మరణిస్తున్నారని చెప్పారు. ఆ క్రమంలో భాగంగానే సెప్టెంబర్ 5న ఆలేరులో గల సుధా నర్సింగ్ హోమ్ నిర్వాహకులు ఇచ్చిన ఇంజక్షన్ రియాక్షన్ కావడంతో యాదగిరిగుట్ట మండలంలోని కమటం గూడెంకు చెందిన ఏనుగుల ఉదయ్ (40) మరణించారని గుర్తు చేశారు. ఉదయ్ సంస్మరణ సభ ఆదివారం నాడు కమటం గూడెం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై, ఉదయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయ్ పై ఆధారపడిన చిన్న ఆడపిల్లలు, భార్య, మాతృమూర్తి ఉన్నారని చెప్పారు. ఉదయ్ మరణంతో ఆ కుటుంబం నేడు ఒంటరి అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు ఒక్క వైద్యరంగం మీదనే కాకుండా ఏ రంగంపై నియంత్రణ లేదని ఆరోపించారు. ప్రతిది వ్యాపారంగా వ్యాపారంగా మార్చి, పేద ప్రజలకు అందకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వలన ప్రజలు అనేక సమస్యలు, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. గత్యంతరం లేని పరిస్థితుల కారణంగా ప్రజలు ప్రాణాలను కోల్పోయే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పేరుకే తప్ప ఎక్కడ వైద్య సేవలు పొందడం లేదని ఆరోపించారు. పది లక్షల రూపాయల ఖరీదైన వైద్యం అనేది పాలక ప్రభుత్వాల ప్రకటనలు తప్ప ఆచరణలో అమలు అయింది ఎక్కడా లేదని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డులను ప్రజలు పొందకుండా లాక్ చేసి ఉందని చెప్పారు. సమాజం మార్పు కోసం, దోపిడీ, పీడనాలు లేని నూతన సమాజ నిర్మాణానికి నడుము బిగించి పోరాడడం అంటే భవిష్యత్తును ఆస్వాదించడమేనని అన్నారు. ప్రజా విముక్తిదారులు ప్రజల కోసం ఏర్పాటు చేయడమే నూతన సమాజ నిర్మాణం కోసం పోరాడే వారి జీవిత ఆశయం అని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను ఓటు బ్యాంకుగా చూస్తున్నాయి తప్ప, సమాజం, ప్రజలు, అభివృద్ధి అనేది మరచిపోయి, దేశాన్ని అమ్మి వేయడానికి, ప్రజా సహజ సంపదను బడా కార్పొరేట్, సామ్రాజ్యవాదులకు అమ్మి వేయడానికి నిసిగ్గుగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు.నేపాల్ లో తాజా పరిణామాలను చూసినప్పుడు అక్కడి ప్రభుత్వం పీకల్లోతు అవినీతి, పెరిగిన నిరుద్యోగం, సామాజిక మాధ్యమం నిషేధం, తదితర కారణాలతో జెన్జీ (జనరల్ జడ్, 1997 తర్వాత పుట్టిన వారు) నిరసనలకు మూలం అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకొని, ప్రజల అదృష్టం మేరకు పరిపాలన చేయకుంటే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సంతాప సభకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బేజాడి కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సంతాప సభలో సిపిఐ జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, జనశక్తి నాయకులు ఇప్ప రామకృష్ణ, గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఉప్పు శ్రీరాములు, కాచారం తాజా మాజీ సర్పంచ్ కొండ అరుణ అశోక్ రెడ్డి, కాయతి నరసింహారెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా, డివిజన్ నాయకులు చీరబోయిన రాజయ్య, టంగుటూరు తాజా మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, చీర బోయిన కొమురయ్య, బర్మ బాబు, ఒగ్గు మల్లయ్య, ఆన్రెడ్డి బాల్రెడ్డి, తమ్మడి అంజయ్య, సుంకె సుగుణమ్మ, పాకాల సరిత, గడ్డం మంకయ్య, యాదగిరి, తాడం పాండు, వంగాల నరసింహారెడ్డి, ఎర్ర మల్లేష్, తలారి వెంకటేష్, మురడి రామచంద్రు, శికిలం వెంకటేష్, ఉదయ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.... సభలో అరుణోదయ సాంస్కృతిక కళాకారులు శికిలం కుమారస్వామి, ఇక్కిరి శ్రీనివాస్, ఆర్ ఉదయ్, తమ్మడి రమేష్ లో పాడిన పాటలు సబికులను కంటతడి పెట్టించాయి.....

# కులను పాక, పటేల్ గూడెం లింకు రోడ్డులో వంతెనను ఏర్పాటు చేయాలి...



**ఆలేరు సెప్టెంబర్ 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొలనుపాక, పటేల్ గూడెం గ్రామాలను కలిపే రోడ్డు మధ్యలో ఉన్న వాగుపై వంతెనను నిర్మించి, ఇరు గ్రామాల ప్రజల ఇబ్బందులతో పాటు రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు మారిన ఈ రోడ్డు మాత్రం మారలేదని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించి, వంతెన నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు...

# మున్నూరు కాపు నూతన కమిటీ ఎన్నిక....




**ఆలేరు సెప్టెంబర్ 14. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని కొలనుపాక రోడ్డులో గల మున్నూరు కాపు భవనంలో నూతన కమిటీ కోసం ఎన్నికలు జరిగాయి. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఆలేరు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా చిరిగే శ్రీనివాస్, ఎలుగల స్వామి, పగడాల రాంబాబు, పంతం కృష్ణ, తోట మల్లయ్య, నారాయణ, ఎలుగల పాపయ్య, కుమారస్వామి. అధ్యక్షులుగా ఎలుగల ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా శివుడు, పందుల యాదగిరి, గాండ్ల రమేష్, జూల శ్రీధర్. ప్రధాన కార్యదర్శిగా ఎలుగల వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా మహేందర్, భూపాల్, పూల మహేందర్, లక్కాకుల ఉప్పలయ్య, సహాయ కార్యదర్శిలుగా ఎలుగల బాలరాజు, సోమిశెట్టి మహేందర్, పోరెడ్డి ప్రసాద్. ఎలుగల శివ, కోశాధికారిగా పత్తి రాములు, సహకోశాధికారిగా ఎలుగల కృష్ణమూర్తి, ప్రచార కార్యదర్శిగా బాశెట్టి రమేష్, కార్యవర్గ సభ్యులుగా గుడారపు శ్రీనివాస్, తోట రాము, తుంకరి రఘు, పూల హనుమంతు, పగడాల బాల కుమార్, తోట భాస్కర్, ఎలుగల నరేందర్, జగన్, మణికొండ బాలరాజు, అల్లం భుజలింగం, తెలుగల చంద్రమౌళి లను సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని ఘనంగా సన్మానించారు.......

## తెలంగాణ ఆడపడుచులకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి



**మునుగోడు నియోజకవర్గం సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** బతుకమ్మ,దసరా కానుకగా తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఇందిరమ్మ చీరలు ఇచ్చేందుకు సర్వం సిద్ధం చేసిందని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య. అన్నారు,అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు. ఇప్పటికే 50 లక్షల చీరలు తయారీ. మరో 10 లక్షల చీరలు ప్రాసెసింగ్. ఒక్కో చీర తయారీకి దాదాపు 800 రూపాయలు ఖర్చు అయినట్లు సమాచారం... ఈ కార్యక్రమంలో : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు-ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ గట్టుప్పల్ మండల అధ్యక్షులు భీమనపల్లి లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చండూరు మండల అధ్యక్షులు కురుపాటి శేఖర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నాంపల్లి మండల అధ్యక్షులు దామెర దేవేందర్, తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ ఉద్యోగుల జేఏసీకి కృతజ్ఞతలు తెలిపిన రెవెన్యూ ఉద్యోగులు

భూభారతి చట్టం 2025 ఇష్టంగా అమలు చేస్తాం...




**భువనగిరి సెప్టెంబర్ 14. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూభారతి చట్టం 2025 అమల్లోకి రావడంతో పాటు గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడం కోసం, గ్రామ పరిపాలన అధికారుల వ్యవస్థను తిరిగి తీసుకురావడానికి విశేష కృషి చేసిన తెలంగాణ జేఏసీ ఉద్యోగుల చైర్మన్ వి లచ్చిరెడ్డిని ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణ పరిపాలన అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిపిఓ వ్యవస్థ వలన గ్రామీణ రెవిన్యూ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు డిప్యూటీ కలెక్టర్ల ప్రమోషన్ కి, తెలంగాణ తాసిల్దార్ అసోసియేషన్ కు, తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ రెవెన్యూ ఉద్యోగులపై పెట్టుకున్న ఆశయాలను వమ్ము చేయకుండా, ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వానికి, రైతాంగానికి వారధిలో ఉంటూ, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కె రామకృష్ణ, టిజిటిఏ అధ్యక్షులు పి రవికుమార్, గ్రామ పాలన కారుల సంఘం నాయకులు తేల్జూరి శ్రీశైలం, గుర్రాల బాలకృష్ణ, కే శ్రీనివాస్, మద్ది వెంకట నరసింహారెడ్డి, సురేష్, వెంకటేష్, అహ్మద్ పాషా, తదితరులు పాల్గొన్నారు....

## నేడు కెనాల్ పనులను ప్రారంభించనున్న ప్రభుత్వ విప్....

రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరవ్వాలి....

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు పిలుపు...

**ఆలేరు సెప్టెంబర్ 14. (అఖండభూమి న్యూస్):** గత సంవత్సరం నుండి నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనేక గ్రామాలలోని గొలుసుకట్టు కాలువలను, కెనాల్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయిస్తూ, ఇప్పటికే ముందుకు సాగుతున్నారని ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంద్రాజు వెంకటేశ్వరరాజు అన్నారు. ఆదివారం నాడు అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఆలేరు మండలంలోని కందిగడ్డ, మందనపల్లి గ్రామాలకు మీరును అందించే కెనాల్ పనులను సోమవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కాల్వపనులకు మండలంలోని అన్ని వర్గాల రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలకాలను పిలుపునిచ్చారు. కాల్వ వినియోగంలోకి రావడం ద్వారా గోదావరి నీరు నేరుగా కందిగడ్డ, మందనపల్లి, సాయి గూడెం, టంగుటూరు, శారాజీపేట, కొల్లూరు గ్రామాలకు చెందిన చెరువులు నింపుకుంటూ, గ్రామంలోనిగ్రామంలోని బిక్కేరు వాగులోని చెక్ డ్యామ్ దగ్గర కలసిపోతుందని అన్నారు. దాదాపు పదివేల హెక్టార్ల భూములకు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఐలయ్య నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. అశ్వరావుపేట, నవాబ్ పేట రిజర్వాయర్ల నుండి వచ్చే నీటి కాలువ నీటిని తీసుకురావడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. నియోజకవర్గానికి నీరు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని కాలువల నిర్మాణం కోసం కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేస్తున్న ఎమ్మెల్యేకు నియోజకవర్గ ప్రజలందరూ రుణపడి ఉంటారని చెప్పారు....

## సంస్కారమే నిజమైన సంపద....




**ఆలేరు సెప్టెంబర్ 14. (అఖండభూమి న్యూస్):** ప్రతి ఒక్కరూ తారతమ్యం లేకుండా సంస్కారం పొందడమే నిజమైన సంపద అని ప్రముఖ ప్రవచన కారులు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, కొలనుపాక గ్రామంలోని శ్రీ మాతా పితృ గోక్షేత్రంలో జరుగుతున్న భాగవత సప్తహ జ్ఞాన యజ్ఞంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రవచనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళిలో సంస్కారాన్ని పెంపొందించే అరుదైన గ్రంథం భాగవతం అని చెప్పారు. హైదరాబాదుకు చెందిన బాలవిహార్, దేవి గ్రూప్ వారు ఈ భాగవత గీత పారాయణం చేశారు. పులి సీతారామ ధర్మ ఆధ్వర్యంలో వేద పండితులు భాగవత మూల పారాయణ చేశారు. ఆరోగ్యం కోసం మహా సౌర హోమం. వివాహం కోసం స్వయంవర పార్వతీ హోమం నిర్వహించినట్లు గోక్షేత్రం అధ్యక్షులు బీజుమల్ల బిందు మాధవ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## ఘనంగా చల్ల నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు

టీపీసీసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లెల జయ.

రాబోయే ఎన్నికలలో అఖండ విజయం కాంగ్రెస్దే...

మహిళలు అభివృద్ధి చెందాలి...





**రంగారెడ్డి సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ టిపిసిసి లేబర్ సెల్, ఐ ఎన్ టి యు సి. చల్ల నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆటో స్టాండ్ సమీపం దగ్గర ఉన్న రాజీవ్ గృహకల్పలో టీపీసీసీ లేబర్ సెల్ శేర్లింగంపల్లి జనరల్ సెక్రెటరీ మల్లెల జయ అధ్యక్షతన నిర్వహించారు, ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్, హాస్పిటల్ టిపిసిసి అధ్యక్షుల సంఘం నల్ల సంజీవరెడ్డిల సంయుక్తంగా నిర్వహించారు, ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలను అన్ని రంగాలలో ఆదుకుంటుందన్నారు, నిరుపేదలకు అన్ని రంగాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి సంకల్పంతో అన్ని పథకాలను అమలు అయ్యేలా చూస్తున్నారన్నారు, శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షురాలు మల్లెల జయ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో అంచలంచలు అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నామన్నారు, మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘాలకు వివిధ పథకాలు. ఏర్పాటు చేసుకోవడానికి మంజూరు చేస్తుందని సూచించారు. నియోజకవర్గం కార్యకర్తలు. అభిమానులు. భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన కార్యక్రమాన్ని జరుపుకున్నారు

## గీత కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులుని సన్మానించిన మదర్ డైరీ చైర్మన్....



**తుర్కపల్లి సెప్టెంబర్ 14.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండల గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కూరెళ్ళ రాజా గౌడ్ ను ఆదివారం నాడు మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుగులో సక్రు నాయక్, గూండా ఆంజనేయులు, తాజా మాజీ వార్డు సభ్యులు గూగుల్లో దూప్ సింగ్ నాయక్, జేరిపోతుల నరేందర్, తదితరులు పాల్గొన్నారు...

## ప్రజా ప్రభుత్వం పై నిరాధార ఆరోపణలు మానుకోవాలి...

### గులాబీ నేతలకు ఎంపీ చామల సూచన...



**ఆలేరు సెప్టెంబర్ 14. (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పై బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు నిరాధార ఆరోపణలు చేస్తూ, ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గుడి చేసేందుకు చేస్తున్న కుట్రలు సరికావని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా మోసం చేసిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చేసిన ప్రయత్నాలపై ఆయన అవగాహన లోపంతో అవాకులు చేవాకులు చేస్తూ రాజకీయాలకు పొందేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు న్యాయ నిపుణులు, అనుభవజ్ఞులతో అనేక సూచనలు తీసుకున్న అనంతరమే ఉద్యోగాల భర్తీ చేశారనే విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. తన అవగాహన లోపంతో, ప్రజా ప్రభుత్వం పై నిరాధారణ ఆరోపణలు చేస్తూ, రాజకీయల లబ్ధి పొందాలని చూస్తున్న కేటీఆర్ కు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. గత శాసనసభ ఎన్నికలలో ఓటమిని జీర్ణించుకోలేక, మతిభ్రమించి ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వెంటనే నిరాధార ఆరోపణలు మానుకొని, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి రావాలని సూచించారు....

## అలాయి భళాయి కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన : బండారు దత్తాత్రేయ



**సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో హర్యానా మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు మర్యాదపూర్వకంగా కలిశారు. అక్టోబర్ 3న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరగనున్న "అలయ్ బలయ్" కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి గారిని ఆహ్వానించారు..

## దివంగత నిచ్చెం వినోద్ జ్ఞాపకార్థం అన్నదానం చేసిన సహ విద్యార్థులు





**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన పూర్వ విద్యార్థులు అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న: పూర్వ ఉపాధ్యాయుడు కంకణాల రాజేశ్వర్ భీంగల్ పట్టణంలోని అంగడి బజార్ శ్రీ భారతి విద్యాలయం ఉన్నత పాఠశాల 2004-05 ఎస్సెస్సి పూర్వ విద్యార్థి దివంగత నిచ్చెం వినోద్ (శివగల్లి-భీంగల్) జ్ఞాపకార్థం ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ రెవెన్యూ శివారులో గల లాలన వృద్ధాశ్రమం లో పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించనైనది. నిచ్చెం వినోద్ గతించి మూడు మాసాలు సమీపిస్తున్న దృష్ట్యా అన్నదానం చేశామని 2004-05 ఎస్సెస్సి మిత్ర బృందం ప్రతినిధులు ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక పూర్వ ఉపాధ్యాయుడు కంకణాల రాజేశ్వర్ హాజరై మాట్లాడుతూ పూర్వ విద్యార్థి దివంగత నిచ్చెం వినోద్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. అంతే కాకుండా అన్ని దానాలలోకెల్లా అన్నదానం మిన్న అని అన్నారు. నిచ్చెం వినోద్ ఆత్మ శాంతించాలని, ఏ లోకంలో ఉన్నా నీ జ్ఞాపకాలు సదా సహ విద్యార్థుల మదిలో మెదులుతూనే ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాక మహేష్, సుంకరి సురేష్, తోట సతీష్, కావటిపురం శివ, తిరునగరి రాకేష్, యాదగిరి వంశీ, గంగం నరేష్, దయ్య అనిల్, చాతిరి సాయిబాబా, కాసర్ల వినోద్, ప్రవాస భారతీయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నాతవరంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన

### కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అప్పిరెడ్డి మాణిక్యం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలంసెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను నాతవరం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అప్పిరెడ్డి చేతుల మీదుగా మహిళలకు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల పేరిట సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని మన రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం జరిగిందని మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశ పెట్టడం జరిగిందని మహిళల పేరిట ఇండ్ల స్థలాలు మంజూరు చేయడానికి సన్నద్ధం అవుతుందని మహిళల పేరిట స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఇట్టం శెట్టి సీతారాం ఎర్ర కాశీ విశ్వేశ్వరరావు జివిరెడ్డి రాజబాబు శెట్టి నానాజీ శెట్టి గోపి గొర్లి లావ సుర్ల నాగబాబు వీఆర్వో బాబు రాష్ట్ర చౌక ధరల పంపిణీ కేంద్రం సభ్యులు ఆకాశ త్రిమూర్తులు చెక్క జోగిరాజు అంకంరెడ్డి సతీష్ అనిమిరెడ్డి సాయి గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నేల కూలిన ఇల్లు



**దేవనకొండ సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కరివేములలో ఆదివారం కురిసిన వర్షానికి మంగలి నాగేంద్ర కు చెందిన ఇల్లు కూలింది. ఇంటిలోని వస్తు సామాగ్రి,నిత్యవసర సరుకులు మట్టిలో కూరుకుపోయాయి రూ. 40,000 నష్టం వాటిల్లిందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటి మిద్దె కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదన్నారు. కుటుంబ సభ్యుల సమాచారంతో గ్రామ రెవిన్యూ అధికారి రాజన్న కూలిన ఇంటిని పరిశీలించారు. ప్రభుత్వము గృహ నిర్మాణం కింద ఇల్లు మంజూరు చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్



**దేవనకొండ సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** పాత %వీ=ా% భవనాల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా మారింది ట్రాన్స్ఫార్మర్ చుట్టుపక్కల ముల్లకంపలు పెద్ద ఎత్తున పెరిగాయి గాలులు వచ్చినప్పుడు ముళ్లకంప చెట్లు తీగలకు తగిలి అగ్గి మంటలు వచ్చిన సందర్భాలు ఉన్నాయని గ్రామ ప్రజలు తెలిపారు చేతికి అందే ఎత్తులో ప్రమాదకరంగా ఫీజులు ఉన్నాయి ట్రాన్స్ఫార్మర్ చుట్టు ముళ్లకంపలు,గడ్డి మొక్కలు తొలగించి కంచె వేసి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

## సిఐటియులో చేరిన మెప్మా (ఆర్పిలు)....



సిఐటియు కండువాలు మెడలో వేసి, సిఐటియులోకి సాదరంగా ఆహ్వానించిన నేతలు...

### ఆర్పి లకు కనీస వేతనాన్ని అమలు చేయాలి....

**భువనగిరి సెప్టెంబర్ 14. (అఖండభూమి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కేంద్రాలలో పట్టణ పేదల నిర్మూలన సంస్థ (మెప్మాలో) రిసోర్స్ పర్సన్స్ గా (ఆర్పి) లు ఆదివారం నాడు టిఆర్ఎస్కెవికి రాజీనామా చేసి, కార్మిక పోరాటాకు నిలయం అయిన సిఐటియులో చేరారు. ఈ సందర్భంగా వారికి సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, కార్యదర్శి కల్లూరి మల్లేశంలు సిఐటియు కండువాలు మెడలో కప్పి సాధారంగా ఆహ్వానించారు. యాదాద్రి భువనగిరి జిల్లా లోని భూదాన్ పోచంపల్లి, ఆలేరు, మోత్కర్, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలకు చెందిన ఆర్పిలు ముక్కుమ్మడిగా టిఆర్ఎస్కెవి నుండి సిఐటియు లో చేరారు. అనంతరం జిల్లా కేంద్రంలోని (తీరందాస్ గోపి భవనం) సిఐటియు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి రామసాని వసంత, బేతి అన్నపూర్ణ, పరమేశ్వరి, అండాలు ఆధ్వర్యంలో చేరారని పాండు, మల్లేషంలు చెప్పారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్నామని, కనీస వేతనం ఇప్పిస్తామని, ఆర్పీలకు మాయమాటలు చెప్పి, తమ అనుబంధ సంఘాలలో చేర్పించుకున్నారని ఆరోపించారు. 11 సంవత్సరాలు గడిచిన అనంతరం ఆర్పీలు వాస్తవాలను గ్రహించి, మాతృ సంస్థ సిఐటియులోకి రావడం శుభ పరిణామం అని అన్నారు. ఆర్పిలు సీఐటీయులో చేరడం ద్వారా ప్రజా పోరాటాలకు మరింత బలం చేకూరుతుందని చెప్పారు. సిఐటియు పోరాటాల ద్వారా హక్కులు, వేతనాలు సాధించుకున్న చరిత్ర వివికే, ఆర్పీలకు ఉందని గుర్తు చేశారు. విపికేలుగా ఉన్నప్పుడు వారి హక్కుల కోసం సిఐటియు అనేక పోరాటాలు చేసి, పాలక ప్రభుత్వాల మెడలు వంచి, గౌరవ వేతనం సాధించిందని తెలిపారు. పాలక ప్రభుత్వాలకు అనుకూలంగా ఉన్న కొంతమంది తమ పబ్బం గడుపుకునేందుకు కార్మికులను టిఆర్ఎస్కెవిలో చేర్పించారని ఆరోపించారు. సిఐటియు ఆధ్వర్యంలో గతంలో సాధించుకున్న హక్కులను గుర్తు చేసుకున్న ఆర్పీలను స్వతహాగా సంఘటితం చేసి, తమ హక్కుల సాధన కోసం స్వచ్ఛందంగా చేరడం శుభ పరిణామం అని అన్నారు. ఆర్పిల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు పనిచేస్తుందనే దృఢ సంకల్పంతో సిఐటియులో చేరిన వారికి అండగా నిలబడి, హక్కులు సాధించి పెడతామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వ బాటలోనే పయనిస్తూ, ఆర్పి లకు కనీస వేతనాలు మరచిపోయారని ఆరోపించారు. వెంటనే ఆర్పి లకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సీనియార్టీని గుర్తించి, పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్పిలకు సంబంధం లేని పనులు చెబుతూ ఆర్పిలపై పని ఒత్తిడి చేయొద్దని డిమాండ్ చేశారు. ఆర్పిలకు జాబ్ చాటు విడుదల చేయాలని కోరారు. ఆర్పీలకు ఇస్తున్న అరకోర వేతనాలను పెండింగ్లో పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్పిలకు కనీస గుర్తింపు కార్డు, యూనిఫామ్ కోడ్ కూడా లేదని అన్నారు. ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనాన్ని 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్పిల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పోరాటాలు చేస్తుందని హామీ ఇచ్చారు. సి ఐ టి యు లో చేరిన వారిలో రామసాని వసంత, బేతి అన్నపూర్ణ, పరమేశ్వరి, అండాలుల ఆధ్వర్యంలో 50 మంది చేరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, మంగ వెంకటేష్, చెక్క పరుశరాములు, గొంగిడి సృజన, మెంతిన నవనీత, చంద్రిక, రాజేశ్వరి, సత్యవతి, చింత కింది వాణి, నాగమణి, సమ్మక్క పద్మజ, సుజాత, ధనలక్ష్మి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## భీంగల్ పట్టణ కేంద్రంలో కండువాల రైతు పండుగ



**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణ కేంద్రంలో ఇర్రోడిగల్లి 2సంఘం ఆధ్వర్యంలో రైతుకండువల పండగ నిర్వహించారు రైతు పండుగ చేసుకున్న మున్నూరు కాపుఇర్రోడి సంఘం: 2 ,ఆధ్వర్యంలో ఆదివారం రోజున పాడి,పంట బాగు ఉండాలనికట్ట మైసమ్మ నిర్వహించి తదనంతరం రైతుల కండువా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘం సభ్యుడు పతని ప్రవీణ్ మాట్లాడుతూ: బీరైతుల కండువాల కార్యక్రమం ఘనంగా నిర్వహించమని తెలిపారు. ప్రేమ ఆప్యాయత స్నేహభావం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ఒకరికి ఒకరూ బాధలు ఉన్న రైతు కష్టాలను పంచుకోవాలని .రైతులు పండించే పంట వల్ల దేశం ముందుకు తీసుకెళ్తుంది రైతే దేశానికి రాజు వ్యవసాయం అనే పదం లో సాయం ఉంది. ఎన్నో కష్టాలు ఎదురు వచ్చిన వ్యవసాయ రైతు మాత్రం పంట పండించే పనిలో ఉంటాడు ఎంత కష్టపడి పండించిన ధాన్యాన్ని ధాన్యాన్ని ప్రభుత్వాలు చిన్న చూపు చూడడం రైతాంగానికి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు వర్ధకారంగా నష్టపోయిన అరహితంగానికి ప్రభుత్వం అంచనా ఏసి రైతాంగానికి మేలు చేయాలని రైతుల పక్షాన మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాం దేశంలో 3%స్ర 4స్ర 5స్ర% ఇవ్వడానికి చాలా



కంపెనీలు ఉన్నాయి కానీ కడుపు కి కావాల్సిన గంజి మాత్రం రైతే ఇవ్వాలి అని తెలిపారు దేశంలో రైతాంగానికి ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఈ విషయం బాగా బాధాకరమని ఆవేదనతో చెప్పుకోవచ్చారు ప్రభుత్వాలు కంపెనీలు అని ఇంటర్నెట్ అని సాఫ్ట్వేర్ అని ఉన్న వాళ్లకి అన్ని కట్టి పెడతారని వ్యవసాయ రైతులకు చేయడమంటే చేతగాని ప్రభుత్వాలని చెప్పారు ఇప్పటికైనా మా బాధలు తెలుసుకొని న్యాయం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో భీంగల్ పట్టణ రైతులు సుంకరిసురేష్, పతాని లింబాద్రి, రంజిత్ , పతానిక్రిష్ణ, లింగన్న, ద్యాగనరసయ్య, మల్లెల ప్రమోద్, ఇర్లరాము, మల్లెల నవీన్ ,గంగాధర్, లింగం, లక్ష్మణ్, లింబాద్రి, పతాని శేఖర్, పతాని నర్సయ్య, నరేష్, దాసు, బబ్లు, రాజన్న, నరసయ్య, హనుమంతు తదితరులు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రాజధాని అమరావతి పై వైసీపీ మరో నాటకం...

### నాడు విధ్వంసం సృష్టించి...నేడు అమరావతి పై కుటిల రాజకీయం

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కోఆర్డినేటర్ పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రజల ఆకాంక్షలను పక్కన పెట్టి, మూడు రాజధానుల పేరుతో విధ్వాంసం సృష్టించిన వైసీపీ అమరావతే రాజధాని అని, విశాఖపట్నం నుంచి పరిపాలన ఉండదని మళ్లీ మాయమాటలు చెబుతున్నారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి విమర్శించారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ రాజధాని అమరావతి పై వైసీపీ నేతలకు కక్ష మామూలుది కాదని, వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణరెడ్డి మాటల్లో అది స్పష్టంగా తెలుస్తోందన్నారు. జగన్ అమరావతి నుండే పాలిస్తాడు అంటూనే... అమరావతిలో ఇంకేమీ అభివృద్ధి చేయక్కరలేదని చెప్పటంలోనే వారి కుటిలతత్వం అర్థమౌతుందన్నారు

**జగన్ దివాలాకోరుతనానికి నిదర్శనం**

.అమరావతిపై వైసీపీ యూటర్న్ తీసుకోవడం జగన్ దివాలాకోరుతనానికి నిదర్శనమని బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ యూటర్న్ తీసుకొన్నంత సులువుగా ప్రజలు యూటర్న్ తీసుకొని వైసీపీని ఆదరిస్తారని అనుకోవడం భ్రమ అని, ఏ ఎండకా గొడుగు కాసే రాజకీయ పార్టీలను ప్రజలు విశ్వసించే రోజులు పోయాయని పేర్కొన్నారు. అమరావతిని స్మశానంతో పోల్చిన వైసీపీ.. నేడు ఏ మొహం పెట్టుకుని అమరావతి రాజధాని అంటుందని నిలదీశారు. మాట తప్పని, మడమ తిప్పని నేత నేడు మనసు మార్చుకోవడం వెనుక ఏ కుటిల రాజకీయం ఉందో ప్రజలకు చెప్పాలని, ముందుగా అమరావతి ప్రజలు, మహిళలు, రైతులకు వైసీపీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 2014లో అమరావతికి పూర్తి మద్దతు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన మూడు



నెలల్లోనే మాట మార్చారని గుర్తు చేశారు. అమరావతిపై అంత ప్రేమ ఉంటే 2019-24 మధ్య ఒక్క పని కూడా ఎందుకు కొనసాగించలేదని, రాజధానిలో ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పటికీ, భవనాలు కట్టడానికి అమరావతి పనికి రాదని, నీటిలో మునిగిపోతోందని విషప్రచారం ఎందుకు చేస్తున్నారో చెప్పాలన్నారు . అమరావతి వేశ్యల రాజధాని అని జగన్ తన సొంత చానల్‌లో డిబేట్లు పెట్టి చెప్పించి, ఇప్పుడు అధికారం కోసం అదే అమరావతిని అడ్డం పెట్టుకుంటున్నారని ఆరోపించారు. వైసీపీని నమ్మి మరోసారి మోసపోవడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరన్నారు.-

## తెదేపా కార్యకర్త కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం.

### కుటుంబ సభ్యులను పరామర్శించిన పిఏసీఎస్ డైరెక్టర్ కిముడు కల్యాణం



**సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలం, సోలభం పంచాయతీ, ఏనుగుగొంది గ్రామంలో టీడీపీ కార్యకర్త కుల్లు కాంతారావు ఇటీవలే అనారోగ్యంతో మరణించడంతో, ఆయన కుటుంబ సభ్యులను తెదేపా సీనియర్ నాయకుడు, పిఏసీఎస్ డైరెక్టర్ కిముడు కల్యాణం పరామర్శించారు. గ్రామంలో ఆదివారం కూటమి నాయకులతో గ్రామంలో పర్యటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెదేపా పరంగా కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు. మృతుడు కుల్లు కాంతారావు టీడీపీ కార్యకర్తగా ఆ ప్రాంతంలో ఎనలేని కృషి చేశారని తెలిపారు. కూటమి నాయకులు రిమలి.కొండబాబు, బుజ్జిబాబు, మాణిక్యం,అశోక్, రవి, శంకర్, రామారావు, తిరుపతి, కృష్ణమూర్తి, బాబూరావు, మత్స్యరాజు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి వేదిక గా మహిళా సాధికారతపై నిర్వహిస్తున్న జాతీయ సదస్సు కు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ






**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ సెప్టెంబర్ 14):** తిరుపతి రాహుల్ కన్వెన్షన్ సెంటర్ లో పార్లమెంట్ మరియు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతోంది. ఇందులో శాసనసభ్యురాలు, ఆంధ్ర ప్రదేశ్ స్త్రీ, శిశు మరియు వికలాంగుల సంక్షేమ కమిటీ సభ్యురాలు శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్ పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు డి. పురందేశ్వరి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ సి. అయ్యన్నపాత్రుడు ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మహిళా సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ చరితారెడ్డి ,ఇతర ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు అధికారులు హాజరయ్యారు.

## మన మిత్ర యాప్ సేవలను గ్రామాల్లో ప్రచారం చేయాలి అని తాసిల్దార్ తెలిపారు.



**పుల్లలచెరువు సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువులో, మన మిత్ర యాప్ ద్వారా అందుతున్న పౌరసేవలపై గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని తహసీల్దార్ కె వెంకటేశ్వరరావు సచివాలయ సిబ్బందికి ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. రెవిన్యూ, పోలీస్, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి ముఖ్య శాఖలకు సంబంధించిన సేవలతో పాటు కీలకమైన సేవలను ప్రజలకు మరింత సౌకర్యవంతంగా మరియు అందుబాటులోకి తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వాట్సాప్ గవర్నెన్స్ పోర్టల్ 'మన మిత్ర'ను 200 పౌర కేంద్రీకృత సేవలను అందించడానికి విస్తరించింది. వాట్సాప్‌లో 95523 00009 ఈ నంబర్‌లో యాక్సెస్ చేయబడిన మన మిత్ర , పౌరులు కేవలం ఒక టెక్స్ట్ సందేశాన్ని పంపడం ద్వారా పూర్తి స్థాయి ప్రభుత్వ సేవలను పొందేందుకు వీలు కల్పిస్తుంది. అనేక ఇతర సేవలను కార్యాలయాలకు వెళ్లకుండానే పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రతి సోమవారం రెవిన్యూ కార్యాలయంలో నిర్వహించే 'మీ కోసం' కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు.

## భవన నిర్మాణ కార్మికుడు నానిపిల్లి బాబ్జి ని పలకరించిన మురళిరాజు

### భవన నిర్మాణ కార్మికులకు అండగా మురళీ రాజు



**సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రతిపాడు మండలం, ధర్మవరం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఇటీవల పనికి వెళ్లి పరంజీ మీద నుండి జారిపడి ఆపరేషన్ చేయించుకున్న నానపల్లి బాబ్జి ని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి బాబ్జి కి ధైర్యం చెప్పి భవన కార్మికులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి మాజీ ఎంపీటీసీ కోలా తాతబాబు నల్లా వెంకటేష్ దాడి పుత్రయ్య నానిపల్లి రమణ అంబటి గణేష్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

సోమవారం 15-09-2025

# రామసముద్రం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో హిందీ దినోత్సవ వేడుకలు





**పుల్లలచెరువు సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలో రామ సముద్రం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విశ్వ హిందీ దివాస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు ఉపాధ్యాయులు స్టూడెంట్స్ విశ్వ హిందీ దివస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రామసముద్రం జెడ్ పి హెచ్.ఎస్ పాఠశాలలో హిందీ టీచర్ గా స్టూడెంట్స్ ని తీర్చిదిద్దుతున్న సాంబశివరావు కు ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు స్టూడెంట్స్ వాళ్ల తల్లిదండ్రుల సమావేశంలో అభినందించి సత్కరించడం జరిగింది. అనంతరం హిందీ టీచర్ అయిన సాంబశివరావు హిందీ గొప్పతనం గురించి మాట్లాడుతూ హిందీ దినోత్సవం అనేది హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను, చరిత్రను, మరియు సంస్కృతిని గౌరవించే ఒక రోజు. భారతదేశంలో, హిందీని అధికారిక భాషగా ఎంచుకున్న సెప్టెంబర్ 14న హిందీ దివస్ (జాతీయ హిందీ దినోత్సవం) జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి, మొదటి ప్రపంచ హిందీ సదస్సు వార్షికోత్సవమైన జనవరి 10న ప్రపంచ హిందీ దినోత్సవం (విశ్వ హిందీ దివస్) జరుపుకుంటారు. అని ఆయన అన్నారు. అలాగే ప్రిన్సిపల్ సి హెచ్ రమేష్ బాబు మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు, మరియు కార్యాలయాలలో హిందీ భాషపై అవగాహన కల్పించడానికి, ప్రోత్సహించడానికి వివిధ కార్యక్రమాలు, పోటీలు, వ్యాస రచన పోటీలు వంటివి నిర్వహిస్తారు. హిందీ భాషా దినోత్సవం - వికీపీడియా హిందీ భాషా దినోత్సవం ను ప్రతి సంవత్సరం సెప్టెంబరు 14న జరుపుకుంటారు. భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహద పడినందున గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారు. అప్పటి నుంచి ప్రతి ఏటా ఈ రోజున హిందీ భాషా దినోత్సవమును జరుపుకుంటారు. హిందీ దివాస్ తెలుగు దినోత్సవ ము %డ%క్రీడా దినోత్సవము %డ%మాథ్స్ దినోత్సవము ఇంగ్లీష్ దినోత్సవము సైన్స్ దినోత్సవ ము సోషల్ దినోత్సవ ము ఇలాంటి ప్రోగ్రాము మరి ఇంకా చాలా కార్యక్రమాలు మా పాఠశాలలో క్రమము తప్పకుండా జరుగుతయి. అని ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు ఉపాధ్యాయులు ఎస్ ఎం సి చైర్మన్ స్టూడెంట్స్ తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేశారు.

# జోగంపేటలో సమగ్ర మహిళ అవగాహన సంఘం ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ

### అట్టడుగున ఉన్న మహిళలకు అవగాహన కల్పించడమే మా లక్ష్యం..

**గొలుగొండ అనకాపల్లి జిల్లా సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం, జోగంపేటలో కార్యనిర్వహిస్తున్న సమగ్ర మహిళా అవగాహన సంఘం (విమ్స్) ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఎల్ వి రమణ చేతుల మీదుగా ఆదివారం మహిళలకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. గ్రామస్థ ప్రాంతాల అనేక కుటుంబాలు ఆర్థికంగా సవాళ్లకు లోనవుతున్న ఈ సందర్భంలో సంఘం చేపట్టిన ఇలాంటి చర్యలు ప్రత్యక్ష సాయం కేవలం సరుకుల ప్యాకెట్లకే పరిమితం కాకుండా సంక్షేమానికి దారిచేర్చే అవగాహన కార్యక్రమాలతో మేళవించి ఉంచుతాది. కార్యక్రమంలో పంపిణీ చేసుకున్న పిండి, మసాలా, సబ్బు, హార్మోన్-ఫ్రీ సబ్బులు వంటి నిత్యవసర సరుకులు సమర్థవంతంగా పంపిణీ చేయడం జరిగింది. అలాగే శుభ్రత, స్వచ్ఛత, మహిళల ఆరోగ్యం, జనన నియంత్రణ, గర్భనిరోధక సమాచారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి చిన్న చర్చలు, బ్రోషర్ల పంపిణీ చేయడం ద్వారా అవగాహన పెంపొందించడం జరిగింది. ప్రత్యేకంగా అట్టడుగున ఉండే, వయోజన మహిళల వరకు సేవలు చేరుస్తూ వారి అవసరాలను గుర్తించి వాటిని తీర్చడం సంఘం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందని సంఘం అధ్యక్షుడు ఎల్ వి రమణ వ్యాఖ్యానించారు: "అట్టడుగున ఉన్న మహిళలకు అవగాహన కల్పించడమే మా సంఘము యొక్క ఉద్దేశం". ఈ సంక్షిప్తమైన మాటే సంఘంపై నడిచే దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుదని అలాగే అవగాహన ద్వారా మహిళలకు తమ హక్కులు, ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక సాధన మార్గాలపై బలమైన అవగాహన కలిగిస్తే, వారి జీవనమార్గాలు స్థిరీకరించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం స్థానిక మహిళలు, యువతకు స్వ-సహాయక గ్రూపులు స్థాపించడం, నూతన నైపుణ్య శిక్షణలు, స్వయం ఉపాధి అవకాశాలపై మీటింగ్‌లు నిర్వహించడం వంటి దీర్ఘకాలిక కార్యక్రమాల యోచన కూడా పునరుద్ధరించబడింది. ప్రభుత్వం, స్థానిక సంస్థలతో కలిసి కొనసాగే ఈ చర్యలు సమగ్ర వంగముగా ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పడతాయి అని అన్నారు. మొత్తంమీదుగా సమగ్ర మహిళా అవగాహన సంఘం చేపట్టిన నిత్యవసర సరుకుల పంపిణీ మరియు అవగాహన కార్యక్రమం సామాజిక బాధ్యత జరిపే సరసమైన ఉదాహరణగా నిలుస్తుందనీ. దీని ద్వారా గ్రామీణ మహిళలలో తెలియకుండానే ఉండే సమస్యలకు పరిష్కారాల వైపు మార్గదర్శకం నడిపించడమే సంఘం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సేల్స్ ఎగ్జిక్యూటివ్ నాగ దుర్గ, మాణిక్యం, చిరంజీవి మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు..





## శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్లఅన్నప్రసాదవితరణపథకానికి విరాళం



**(శ్రీశైలం సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానంనిర్వహిస్తున్నఅన్నప్రసాద వితరణకు,కె.రామచంద్రరావు,భీమవరం వారు,దేవస్థాన%శీ%అన్నప్రసాద వితరణ పథకానికి విరాళంరూ.1,00,500 /-లను అందజేశారు.ఈమొత్తాన్నిపర్యవేక్షకులు కె. శివప్రసాద్‌కుఅందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## ఏజెన్సీలో అక్రమ రంగురాళ్ల తవ్వకాలపై ఆగ్రహం చర్యలు తీసుకోవాలని డిమాండ్





**రంపచోడవరం నియోజకవర్గం, సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్ పరిధిలోని అడ్డతీగల మండలం దుప్పులపాలెం, మల్లవరం, మామిళ్ల గ్రామాలకు సమీపంలోని తపసి కొండ అడవుల్లో గత కొంతకాలంగా అక్రమ రంగురాళ్ల త్రవ్వకాలు ఊపందుకున్నాయి. స్థానిక గిరిజనేతర దళారులు, బయట ప్రాంతాల బడా దళారులతో చేతులు కలిపి ఈ తవ్వకాలను యాదేచ్ఛగా కొనసాగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో "ఆదివాసీ సంక్షేమ పరిషత్" (274/16) జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు మీడియాతో మాట్లాడుతూ, ఫారెస్ట్ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ రంగురాళ్ల తవ్వకాలను అడ్డుకోవాలని రెవెన్యూ మరియు ఫారెస్ట్ శాఖలను డిమాండ్ చేశారు. మల్లవరం%-%మామిళ్ల ఫారెస్ట్ సరిహద్దుల్లోని తిరుపతమ్మ క్వారీ వద్ద ఆయన స్వయంగా పరిశీలించగా, ముమ్మరంగా అక్రమ త్రవ్వకాలు జరుగుతున్నట్లు తేలిందని తెలిపారు. ఇక ఈ క్వారీ ప్రాంతంలో రంగురాళ్ల కోసం ముఠాల మధ్య ఘర్షణలు కూడా జరుగుతున్నట్లు సమాచారం అందిందని బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ తవ్వకాల వెనుక గిరిజనేతరుల పెత్తనం స్పష్టంగా కనిపిస్తోంది. ఏజెన్సీ ప్రాంతం నాశనం కావడానికి కారణం వీరి అక్రమ దోపిడీనే. ఈ పరిస్థితి కొనసాగితే గిరిజనుల హక్కులు పూర్తిగా తస్కరించబడతాయి" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "మా ఊళ్లో మా రాజ్యం" స్ఫూర్తితో ప్రభుత్వం ప్రతి శాఖను కఠినంగా పనిచేయేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన అధికారులను కోరారు. గిరిజనేతరుల చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఆపకపోతే, ఏజెన్సీ ప్రాంతం మొత్తం సర్వనాశనం అవుతుందని హెచ్చరించారు.

## కొయ్యూరు సీఐని సన్మానించిన సిపిఐ నేతలు

### సిపి పార్టీ జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ



**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి శ్రీనివాసరావు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు బృందం ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో ఇదే స్టేషన్లో ఎస్ఐగా విధ్నలు నిర్వహించి ఇదే స్టేషన్ కి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆయన అన్నారు. అనంతరం సీఐ శ్రీనివాసరావును దుస్సాల్వతో సత్కరించారు. కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షులు దర్శి సతీష్ మాజీ సర్పంచ్ గుమ్మా రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## నంద్యాల జిల్లా కొత్త ఎస్పీగా సునీల్ షెరాన్ బాధ్యతలు స్వీకారం



**నంద్యాల జిల్లా (శ్రీశైలం సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లాకు ,కొత్త జిల్లా పోలీసు అధికారి (%ఖా%)గా 2019 ,బ్యాచ్ ఐపీఎస్ అధికారి సునీల్ షెరాన్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయన ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. సునీల్ షెరాన్ మాట్లాడుతూ,నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, చట్టవ్యవస్థ బలోపేతం, ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపశమనం ఉండదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నంద్యాల జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు ఎటువంటి ఊరట ఉండదు. మట్కా, గుట్కా, అక్రమ రవాణా, చీటీ ఫండ్ వంటి దందాలపై ప్రత్యేక నిఘా. మహిళలు, బాలల భద్రతకు ప్రత్యేక దృష్టి. పోలీసు వ్యవస్థపై ప్రజల నమ్మకం పెంచేలా సమర్థవంతమైన చర్యలు. ప్రజలు నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేసే వాతావరణం సృష్టించటం. విశాఖపట్నం గ్రేహౌండ్స్ యూనిట్ నుంచి నేరుగా నంద్యాల ఎస్పీగా వచ్చిన సునీల్ షెరాన్‌ను జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతించారు. ఇక, గత ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా బదిలీపై డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ సమర్పించనున్నారు. నంద్యాల జిల్లా ప్రజలు భయపడనవసరం లేదు%౫%న్యాయం కోసం ఎప్పుడూ పోలీసులు మీతో ఉంటారు" అని ఎస్పీ సునీల్ షెరాన్ ప్రజలకు భరోసా ఇచ్చారు.

## ముద్రగడ ను కలిసిన డాక్టర్ విజయబాబు



**ప్రత్తిపాడు సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి లో మాజీ మంత్రి వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం గారిని ఏలేశ్వరం విజయ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ ఎస్ విజయ బాబు కలిశారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ విజయబాబుకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు స్వాగతం పలికారు. ముద్రగడ పద్మనాభం కుటుంబం ను డాక్టర్ ఎస్ విజయబాబు కుటుంబం మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## రంపచోడవరం మండలంలో ఎర్టికా కారు బోల్తా 200 కిలోల గంజాయి స్వాధీనం





**రంపచోడవరం, సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం చిన్న బీరంపల్లి సమీపంలో రహస్యంగా తరలిస్తున్న భారీ గంజాయి బస్తాలు బయటపడ్డాయి. ఎర్టికా కారు అదుపు తప్పి బోల్తా కొట్టడంతో ఈ అక్రమ రవాణా వెలుగులోకి వచ్చింది. స్థానికులు కారు నుంచి బస్తాలు పడిపోవడం గమనించి దగ్గరికి వెళ్లి చూసే సరికి అవి గంజాయి బస్తాలుగా తేలాయి. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న రంపచోడవరం పోలీసులు సుమారు 200 కిలోల గంజాయిను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక దర్యాప్తులో, ఈ గంజాయి ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారన్న అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అలాగే ఈ రవాణా వెనుక ఎవరున్నారన్నది కూడా గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానికులు మాట్లాడుతూ, "ఈ సంఘటన యాదృచ్ఛికంగా బయటపడింది. కారు బోల్తా పడకపోతే గంజాయి రవాణా నిరభ్యంతరంగా జరిగేది. ఇంతకుముందు కూడా ఇలాంటి సంఘటనలు పలుమార్లు చోటుచేసుకున్నాయి. ఈ ప్రాంతం అక్రమ గంజాయి రవాణాకు అడ్డాగా మారిందని అనిపిస్తోంది" అని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, డ్రగ్ మాఫియాపై విస్తృతంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు దినాల్లో ఆదోని చైతన్య పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు క్లాసులు నిర్వహిస్తున్నారు

### తక్షణమే చైతన్య పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని, %DSF, RPSF% విద్యార్థి సంఘాలు డిమాండ్



**సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కార్యక్రమాన్ని ఉద్దేశించి %ఙాఖీ% జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ %ౠాఖీ% జిల్లా కార్యదర్శి బాలు మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ చైతన్య పాఠశాల యాజమాన్యం సెలవు దినాల్లో తరగతులు నడుపుతున్న కూడా ప్రభుత్వ విద్య అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు....?? ఇవాళ అనేక రకాలుగా సెలవు దినాల్లో కూడా చదువు పేరుతో విద్యార్థులకు చదువుల పేరుతో ఒత్తిడి చేస్తూ చైతన్య పాఠశాల యాజమాన్యం సెలవు దినాల్లో కూడా తరగతులు కొనసాగించడం చాలా దారుణం, కావున విద్యార్థులకు చదువు అనే ఒత్తిడి లేకుండా విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం కూడా చాలా అవసరం విద్యార్థులకు ఒత్తిడి లేని చదువును అందించాలని %ఙాఖీ, ౠాఖీ% విద్యార్థి సంఘంగా కోరుతున్నాము...అలాంటి ఒత్తిడి విద్యార్థులకు లేకుండా చూడాల్సిన అవసరం విద్య అధికారులకు ఎంతైనా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం లేనిపక్షంలో డీఈవో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు సృష్టిస్తామని మరొక్కసారి జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు గిడ్డయ్య వినోద్ సూరి తదితరులు పాల్గొన్నారు

## నాతవరం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వైతారకేశ్వరరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా వై తార్కేశ్వరరావు ఆదివారం బాధ్యత స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాతవరం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడుతానని ఎటువంటి అసంఘిక ఘటనలు జరగకుండా చూస్తానని మాదకద్రవ్యాలు స్మగ్లింగ్లు జరగకుండా చూస్తానని ఆయన అన్నారు అనంతరం బాధ్యతలు చేపట్టిన ఇన్స్పెక్టర్ కి నాతవరం మండల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు

## చొప్పెల్ల గ్రామంలో శ్రీదేవి నవరాత్రుల వేడుకలకు పందిరిరాట పూజలు.



**ఆలమూరు,సెప్టెంబర్ 14(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి గుడి సెంటర్లో ఆదివారం ఉత్సవ కమిటీ వారిచే శ్రీదేవి నవరాత్రుల వేడుకలకు పందిరిరాట పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్పీ రాహుల్ మీనా వారిని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్పీ మురళీ మోహన్.



**కొత్తపేట,సెప్టెంబర్ 14(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన ఎస్పీ రాహుల్ మీనా వారిని అమలాపురం ఎస్పీ వారి ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్.

## కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళు

### 32 లక్షలతో పంచాయతీ భవనానికి శంకుస్థాపన

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ ఎం వి వి ప్రసాద్



**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్ అన్నారు. ఆదివారం చింతలపూడి గ్రామంలో నూతనంగా 32 లక్షలు రూపాయలతో నిర్మించే పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంవివి ప్రసాద్ మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రవ్యాప్తంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు తోపాటు అభివృద్ధి పనులు చేస్తూ ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతం అభివృద్ధి చేసేందుకు మారుమూల గ్రామాలకు సైతం రహదారులు నిర్మించడంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రరామ్మూర్తి, పంచాయతీ కమిటీ అధ్యక్షుడు పుల్లయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు బొంకుల గడ్డయ్య యూనిట్ ఇంచార్జ్ పుట్టుకూరి సన్యాసిరావు మాజీ ఎంపీటీసీ కిలే బాలరాజు ధూపం శ్రీను భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శిఉల్లి సూరిబాబు ధన్యంరాజు కనకరాజు కే భాస్కరరావు డి మహేష్ ఎం కృష్ణ ఎస్ సన్యాసిరావు టి సంజీవ్ రావు ఎస్ మురళి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## లోక్ సభ ర్యాంకిగ్స్ లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి 11వ ర్యాక్



**నంద్యాల, (శ్రీశైలం సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** లోక్ సభలో పార్లమెంట్ సభ్యుల పర్ఫామెన్స్ రిపోర్ట్ ను పార్లమెంట్ ఆదివారం ఢిల్లీలో విడుదల చేసింది. 2024 జూన్ 24 నుంచి 2025 ఏప్రిల్ 4వ తేదీ వరకు పార్లమెంట్ సభ్యులు పాల్గొన్న డిబెట్లు, అడిగిన క్వశ్చన్స్, అటెండెన్స్ ఆధారంగా ఈ ర్యాంకులను పార్లమెంట్ ఇచ్చింది. ఈ నివేదికలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి 11వ స్థానంలో నిలిచారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో మొత్తం 78 ప్రశ్నలు అడగగా, 09 చర్చల్లో పాల్గొన్నారు. అదేవిధంగా లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హాజరు శాతం 82.35గా ఉందని పార్లమెంట్ నివేదిక విడుదల చేసింది.

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి లోక్ సభలో 11 వ ర్యాంక్ రావడం పట్ల నంద్యాల పార్లమెంట్ పరిధిలోని టీడీపీ నాయకులు, బైరెడ్డి అభిమానులు హర్షం వ్యక్తం చేశారు

### విద్యుత్ షాక్ తో ఆక్వారైతు మృతి..



**అల్లవరం మండలం సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** డి రావులపాలెం గ్రామానికి చెందిన ఒంటెద్దు నాగబాబు( కాంట్రాక్టర్) అదే మండలం గుండెపూడి గ్రామానికి చెందిన వేగిరాజు వెంకటరాజు దగ్గర చెరువులును 5 ఎకరాలు లీజుకు తీసుకుని ఆక్వా చెరువు చేస్తున్నారు ఉదయం 9 గంటలకు ఇంటిదగ్గర బయలుదేరి నేను చెరువు కాడకి వెళు తున్నానని తన భార్యతో చెప్పి వెళ్ళినాడు. మధ్యాహ్నం అయినా సరే తన భర్త ఇంటికి భోజనానికి రాలేదని ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని తన భార్య చెరువు దగ్గరకు బామ్మర్దిని పంపించింది చెరువు దగ్గరకు వెళ్లి చూసేసరికి ఏరియేటర్ వద్ద చెరువులో చనిపోయి ఉన్నాడు షార్ట్ సర్క్యూట్ అయ్యి విద్యుత్ షాక్ కి గురై (40)మృతి చెందినాడు . ఈ సంఘటన ఆదివారం 12 గంటలు సమయంలో జరిగింది. అతను వర్క్ చేస్తుండగా ఎవరు లేకపోవడం వలన సంఘటన జరిగిందని అక్కడ స్థానికులు చెబుతున్నారు మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు కుటుంబంలో తల్లిదండ్రులు ,పిల్లలు, భార్య , కన్నీరు పర్యంతమయ్యారు ఆయన మృతితో డి రావులపాలెం గ్రామం లో విషాధచాయలు నెలకొన్నాయి. అల్లవరం ఎస్సై గారు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# కోడి పందాలపై దాడి నలుగురు అరెస్టు

కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ

**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మండలంలో ఆర్ కొత్తూరు గ్రామంలో కోడిపందాలు ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ కిషోర్ వర్మ తెలిపారు. తమకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కోడి పందాలు పై దాడి చేయడంతో నాలుగు కోడి పుంజులు రెండు కత్తులు, 5250 నగదును స్వాధీనం చేసుకుని పందెం రాయుళ్లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని ఎస్ఐ కిషోర్ వర్మ స్పష్టం చేశారు

# బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కలసిన

గాదె శ్రీనివాసరావు



**నర్సీపట్నం సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు కేంద్ర ఆరోగ్య శాఖ మాత్యులు జేపీ నడ్డా నీ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాష్ట్ర మహా సంపర్క్ అభియాన్ సభ్యులు గాదె శ్రీనివాసరావు విశాఖపట్నం పర్యటనలో భాగంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం జాతీయ బిసి సంఘం అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజవర్గం కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఇందుకూరులో కొండ దొరల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీదరి రామమూర్తికి ఘన సన్మానం



**రంపచోడవరం నియోజకవర్గం, సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామంలో ఆదివారం ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. విశాఖ జిల్లా పాడేరు మండలానికి చెందిన ఆంధ్ర రాష్ట్ర కొండ దొరల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీదరి రామమూర్తి డివిజనల్ కోఆపరేటివ్ అధికారిగా పదవీ విరమణ చేసిన సందర్భంగా, తన సొంత తెగకు చెందిన కుటుంబ సభ్యులు మరియు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో రామమూర్తి మాట్లాడుతూ"కొండ దొరల సంఘం అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను. సంఘ సభ్యులకు ఏ అవసరం వచ్చినా ముందుండి సహాయం అందిస్తాను" అని హామీ ఇచ్చారు. అలాగే తూర్పు, పశ్చిమ గోదావరి మరియు అల్లూరి జిల్లాలకు కొత్తగా సంఘం కార్యవర్గ సభ్యులను నియమించినట్లు ప్రకటించారు.

# ఆదోనిలో జీవి మాల్ లో సందడి చేసినయాంకర్ అనసూయ








**సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో కొత్త బస్టాండ్ రోడ్డు లో జీవి మాల్ యాంకర్ అనసూయ ప్రారంభించారు అనసూయ అభిమానులు ఆదోని నియోజకవర్గం ప్రజలు సినీ తార అనసూయని చూడడానికి రావడం జరిగింది ఆమె మాట్లాడుతూ ఖమ్మంలో మొదలైన 75 సంవత్సరాల %+ఎ% వస్త్ర ప్రయాణం.. గుడివాడ, రాజమండ్రి మిర్యాలగూ ఏలూరు, సత్తుపల్లి, జంగారెడ్డి గూడెం, బీదర్, కోదాడలలో, నంద్యాల, అమలాపురం, కర్నూలు, నిడదవోలు మరియు నందిగామ లలో కష్టమర్ల విశేషాభిమానం పొంది ఇప్పుడు ఆదోని లో తను ప్రారంభిస్తున్నారు.... ఖమ్మంలో మొదలైన %+ఎ% మాల్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటకలో లక్షల మంది తెలుచుకుంది. ఇప్పుడు ఆదోని ప్రజల కొరకు వారి జీవన శైలితో సరితూగే విధంగా అంతర్జాతీయ వ్యక్తిగత అభిరుచులకు సరితూగే విధంగా అంతర్జాతీయ స్టైల్స్ ను ఆదోని ప్రజలకు అందించాలని షోరూమ్ ను జీవి మాల్ ప్రారంభించారు . మొత్తం కుటుంబం కోసం నాణ్యతనీ, విస్తారమైన రేంజ్ ని కాంపిటీటివ్, ధరల్ని వాగ్దానం చేస్తుంది. అని స షోరూమ్. అపరిమితమైన కలెక్షన్స్, అద్భుతమైన మోడల్స్ అత్యంత అందు అన్నీ శారీస్ హ్యాండ్లు, పట్టు శారీస్, లేహంగాస్, సూటింగ్స్ షర్టింగ్స్, మెన్స్ వేర్, ఎత్నిక్ వేర్ మొదలగునవి అన్ని వర్గాల వారికీ అందుబాటు అరసమైన ధరలలో కే అందిస్తున్నారని ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ తార శ్రీమతి అనసూయ భరద్వాజ్ గుట్టం ఉమా మహేశ్వర రావు , గుట్టం వాసు , నరేన్ గారు మరియు గుట్టం అంకిత్ . బస్తిపాటి నాగరాజు పంచలింగాల , ఎంపీ. %జఎ% లోకేశ్వరి , ఆధోని మున్సిపల్ చైర్పర్సన్ కొనుగోలు దారులు : శ్రీ చెరుకూరి కృష్ణ మూర్తి , చైర్మన్ - బద్రాద్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్

# హైడ్రో పవర్ అనుమతులు రద్దు వెంటనే చేయాలి

అల్లూరి జిల్లా గిరిజన సమైక్య డిమాండ్



**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మన్యంలో ప్రజలకు పెనుముప్పుగా తయారయ్యే హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులను వెంటనే రద్దు చేయాలని గిరిజన సమైక్య జిల్లా దర్శి సతీష్ డిమాండ్ చేశారు. ఆదివారం కొయ్యూరు గిరిజన భవన్లో గిరిజన సమైక్య సమావేశం కామ్రేడ్ మల్ల నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో అరకు, హుకుంపేట, కొయ్యూరు మండలాల్లో ఐడ్రోపవర్ ప్రాజెక్టులు అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వల్ల గిరిజన ప్రాంత ప్రజలు చిన్న భిన్నం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు వీటిని అడ్డుకునేందుకు గిరిజన ప్రాంత ప్రజలందరూ ఏకతాటిపై రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షులు కూడా రాధాకృష్ణ మండల సిపిఐ పార్టీకార్యదర్శి సత్యనారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు గిరిజన సమైక్య సహాయ కార్యదర్శి సుంద్రు కృష్ణ మాజీ సర్పంచ్ బొమ్మ రాంబాబు కస్తూరి రమేష రాంబాబు జీకే వీధి మండలం గిరిజన సమైక్య మండల కార్యదర్శి తాగి నాగేశ్వరరావు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీశైల దేవస్థానంలో శ్రీస్వామి అమ్మవార్ల పల్లకి ఉత్సవం





**శ్రీశైలం సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానంలోలోకకల్యాణంకోసం దేవస్థానం శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా సర్కారి సేవగా జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

# నిరుపయోగంగా హాస్టల్ భవనాలు



**దేవనకొండ సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండలో నిరుపయోగంగా %ఐచీ% హాస్టల్ భవనాలు వినియోగంలో లేక శిధిలావస్థకు చేరాయి చుట్టుపక్కల పిచ్చి మొక్కలు,చెత్తా చెదారంతో నిండి పందులకు ఆవాసాలుగా మారాయని స్థానికులు అన్నారు గతంలో ఎందరో విద్యార్థులు ఈ భవనాల్లో ఉండే విద్యను కొనసాగించారు ఈ భవనాలు ఇప్పుడు శిధిలావస్థకు చేరుకోవడం చర్చనీయాంశంగా మారింది ఇప్పటికైనా అధికారులు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# హైదరాబాద్ ఆఫీస్‌కు గిరాకీ నై

## తగ్గిన కొత్త ఆఫీస్ స్పేస్ సైప్లై, లీజింగ్ 25 శాతం చొప్పున పతనం

## జూలై-సెప్టెంబర్‌కుగాను వెస్టియన్ నివేదిక



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దాదాపు పదేండ్లపాటు అత్యధిక డిమాండ్‌ను చూసిన హైదరాబాద్ రియల్టీకి ఇప్పుడు ఆదరణే కరువైపోయింది.అటు హౌజింగ్ మార్కెట్, ఇటు ఆఫీస్ మార్కెట్ రెండూ కుప్పకూలుతున్నాయి మరి. ఎన్నో ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీలు విడుదల చేస్తున్న వరుస నివేదికలే ఇందుకు నిదర్శనం. దేశీయ రియల్టీపై అందులో హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్ తీరుతెన్నులపై రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ ఓ రిపోర్టునిచ్చింది. ఇందులో ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఆఫీస్ స్పేస్ సైప్లై, లీజింగ్ 25 శాతం పడిపోయినట్టు తేలింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పరుగులకు బ్రేక్ పడిందా?.. సుమారు దశాబ్దకాలం కనిపించిన డిమాండ్ ఇప్పుడు కనుమరుగైపోతున్నదా?.. అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. కన్సల్టెన్సీ ఏదైనా.. చెప్పేది మాత్రం ఒక్కటే. అదే.. హైదరాబాద్ నిర్మాణ రంగంలో నిస్తేజం ఆవరిస్తున్నదని. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ విడుదల చేసిన తాజా నివేదిక సైతం ఇదే చెప్తున్నది. మంగళవారం వచ్చిన ఈ రిపోర్టు.. హైదరాబాద్‌లోని ఆఫీస్ స్పేస్‌కు గిరాకీ అంతంతమాత్రంగానే ఉన్నట్టు తేల్చింది. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో మార్కెట్‌లోకి కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఆఫీస్ స్పేస్ గతంతో చూస్తే 25 శాతం తగ్గినట్టు పేర్కొన్నది. 4.1 మిలియన్ చదరపు అడుగులకే పరిమితమైనట్టు స్పష్టం చేసింది. అలాగే ఇదే సమయంలో లీజింగ్ కార్యకలాపాలు సైతం 25 శాతం క్షీణించి 2.79 మిలియన్ చదరపు అడుగుల వద్దే ఉన్నట్టు వెల్లడైంది.

### రివర్స్ గేర్‌లో..

దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలకు తమ కార్యాలయాల ఏర్పాటుకు ముందు గుర్తొచ్చేదే హైదరాబాద్. ఒకప్పుడు బెంగళూరు, ముంబైలకు ఈ ఘనత దక్కినా.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో సుమారు పదేండ్లపాటు అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, అందించిన సహకారంతో ఆ నగరాల స్థానంలోకి హైదరాబాద్ వచ్చి చేరింది. ఐటీ, ఐటీ అనుబంధ రంగాలు, ఫార్మా, బయోసైన్స్, ఏవియేషన్, డాటా సెంటర్లు ఇలా అన్నింటికీ హైదరాబాదే ప్రధాన కేంద్రంగా విరాజిల్లింది. కానీ ఇప్పుడు ఆ ఉత్సాహం సన్నగిల్లింది. హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకొనేందుకు ఎవరూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీంతో ఆఫీస్ స్పేస్ సైప్లై కూడా అందుకు తగ్గట్టుగానే తగ్గుతూ వస్తున్నది. దీనిపై రియల్టీ వర్గాల్లో ఆందోళనలు పెరుగుతున్నాయి.

### ఢిల్లీ, బెంగళూరుల్లో..

ఓ వైపు హైదరాబాద్‌లో కొత్తగా వచ్చే ఆఫీస్ స్పేస్ క్షీణిస్తుంటే.. మరోవైపు బెంగళూరు, ఢిల్లీల్లో అది పెరుగుతూపోవడం గమనార్హం. ఈ జూలై-సెప్టెంబర్‌లో బెంగళూరులో అందుబాటులోకి వచ్చిన నూతన ఆఫీస్ స్పేస్ 3.6 మిలియన్ చదరపు అడుగులు. గతంతో పోల్చితే 33 శాతం ఎక్కువ. అలాగే ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోనూ 2.3 మిలియన్ చదరపు అడుగులకు ఎగిసింది. మునుపటితో చూస్తే ఇది ఏకంగా 360 శాతం పెరగడం విశేషం. ముంబైలో 0.90 మిలియన్ చదరపు అడుగులతో యథాతథంగా కొత్త ఆఫీస్ స్పేస్ సరఫరా ఉన్నది. చెన్నైలో స్వల్పంగా తగ్గగా, కోల్‌కతాలో ఏ-గ్రేడ్ ఆఫీస్ స్పేస్ సైప్లైనే లేదని వెస్టియన్ చెప్పింది. పుణెలో మాత్రం 26 శాతం తరుగుదల కనిపించింది. దీంతో హైదరాబాద్‌సహా దేశంలోని ఈ ఏడు ప్రధాన నగరాల్లో ఓవరాల్‌గా మార్కెట్‌లోకి కొత్త ఆఫీస్ స్పేస్ రాక 4 శాతం పడిపోయి జూలై-సెప్టెంబర్‌లో 12.8 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైనట్టు వెస్టియన్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

### లీజింగ్‌లో..

ఈ జూలై-సెప్టెంబర్‌లో బెంగళూరులో లీజింగ్ కార్యకలాపాలు 84 శాతం ఎగిసి 6.63 మిలియన్ చదరపు అడుగులకు చేరుకున్నాయి. పుణెలో 112 శాతం పెరిగి 2.33 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైంది. చెన్నైలో లీజింగ్ కార్యకలాపాలు యథాతథంగానే ఉండగా, ముంబైలో స్వల్ప క్షీణత కనిపించింది. ఢిలీ-ఎన్‌సీఆర్‌లో 17 శాతం, కోల్‌కతాలో 45 శాతం తగ్గాయి. ఇక బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో డిమాండ్ ఉన్నట్టు వెస్టియన్ చెప్తున్నది.

# విశాఖలో 28న రోటరీ మెగా బ్యాట్మెంటన్ టోర్నీ



**కాకినాడ సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** రోటరీ గ్రేటర్ విశాఖ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 28న రోటరీ మెగా బ్యాట్మెంటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు గ్రేటర్ విశాఖ రోటరీ క్లబ్ అధ్యక్షులు నేతాజీ తెలిపారని రోటరీ గోల్డెన్ జూబ్లీ కాకినాడ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. ఈ టోర్నమెంట్లో కృష్ణాజిల్లా నుండి జిల్లా నుండి శ్రీకాకుళం జిల్లా వరకు ఉన్న రోటరీ క్లబ్బులకు చెందిన సభ్యులు ఈ టోర్నమెంట్ లో పాల్గొంటారని వివరించారు .పాల్గొని క్రీడాకారులు మరియు టీం లో ఈనెల 22 వ తారీకు లోగా 800 చెల్లించి వారి పేరు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారని క్రీడల సందర్భంగా అందించే టీ షర్టు మరియు లంచ రీఫ్రెష్మెంట్ ఏర్పాటు చేస్తున్నారని డాక్టర్ గోపి వివరించారు. మెన్ అండ్ ఉమెన్ డబుల్సులో కూడా టోర్నమెంట్ జరుగుతోందని అన్ని క్లబ్ లో ఉన్న బ్యాట్మెంట్ ప్లేయర్ పంపడం ద్వారా ఈ క్రీడా సంబరాలు మరింత వైభవంగా నిర్వహించబడతాయని డాక్టర్ గోపి అభిప్రాయం వ్యక్తం చేశారు. విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీలో ఉన్న బ్యాట్మెంటన్ ఇండోర్ స్టేడియంలో ఈ టోర్న్నర్నమెంట్ ఆ రోజు ఉదయం 8-30 నుండి సాయంత్రం 6-30 గంటల వరకు జరుగుతోందని ఇతర వివరాలకు భాస్కర్ 9052170666, స్పోర్ట్స్ కన్వీనర్ సునీల్ కుమార్ 6281251231, కళ్యాణ్ చక్రవర్తి 94409 90288, లో సంప్రదించవచ్చని డాక్టర్ గోపీనాథ్ తెలిపారు.

# మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిన మొఖమాటం శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీసీ చైర్మన్ ఎం ఆర్ కే మూర్తి




**చెరుకుపల్లి: సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో తన వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలను అందజేస్తూనే ఉంటానని ఫుడ్ ఇన్స్పెక్టర్ చెరుకుపల్లి గ్రామస్తులు మొఖ మాటం శ్రీనివాసరావు అన్నారు ఆదివారం గ్రామంలోని హిందూ స్మశాన వాటిక చెన్నకేశవ నగర్ కాలనీకి వెళ్లే రహదారులు రోడ్డు వెంట మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసి చైర్మన్ ఎం ఆర్ కే మూర్తి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం మొఖ మాటము శ్రీనివాసరావు అందిస్తున్న సహాయ సహకారాలను యువత స్ఫూర్తిగా తీసుకొని గ్రామాభివృద్ధి లో భాగస్వాములు కావాలని సూచించారు గత కొన్ని సంవత్సరాలుగా మొఖ మాటం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు ఎన్నోసార్లు సహాయ సహకారాలు అందించారని గోవాడ బాల కోటేశ్వర స్వామి దేవాలయం వద్ద నుండి చెరుకుపల్లి గ్రామం గ్రామంలోని పలుచోట్ల మొక్కలు పెంపకానికి లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు ఒక్కో మొక్క మరియు మొక్క సంరక్షణ నిమిత్తం ఒక్కొక్కటి 2,000 చొప్పున 150 మొక్కలను ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నుండి స్మశాన వాటిక చెన్నకేశవ నగర్ వరకు మొక్కలు నాటించడం జరిగిందని ఎం ఆర్ కె మూర్తి తెలిపారు మునుముందు హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు తనవంతుగా కృషి చేయనున్నట్లు నిర్వాహకులు శ్రీనివాసరావు వ్యక్తం చేశారు రానున్న కాలంలో మరిన్ని సామాజిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ కన్వీనర్ మతి భాస్కరరావు రాష్ట్ర బీసీ నాయకులు దివి రాంబాబు బ్రాహ్మణ అసోసియేషన్ చైర్మన్ రావూరి ఆంజనేయులు మల్లాది రామకృష్ణ విశ్వం శెట్టి శ్రీనివాసరావు కందుల వెంకటేశ్వరరావు దివి శ్రీనివాసరావు జ్ఞాన ప్రసూనాంబ సతీష్ శారదా ప్రియ హేమ కిరణ్ శరణ్య సొంటి సుబ్బయ్య గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు

# ఈ నెల 15న కలెక్టరేట్లో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

అర్జీలను »»%meekosam.ap.gov.in%µµ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు

అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల,సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 15న సోమవారం ఉదయం నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా “%ఎవవనెశీయిఎ.ఖజా.స్త్రశీజ.ఱఅ%” లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. ఉదయం 9-30 గంటలకు అధికారులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సమాచార శాఖ డీఐపిఆర్వో గా బాధ్యతలు స్వీకరించిన జె. మల్లికార్జునయ్య!



నంద్యాల, సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్): సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డీఐపిఆర్వో)గా జె. మల్లికార్జునయ్య ఆదివారం పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

అన్నమయ్య జిల్లాలో డిపిఆర్ఓ గా విధులు నిర్వహిస్తూ కర్నూలు సహాయ సంచాలకులుగా పదోన్నతి పొందడం జరిగింది. దీంతోపాటు నంద్యాల డిఐపిఆర్ఓగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లాలో డీఐపిఆర్వోగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గారి సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార

# స్థానికంలో ఎంఐఎం దే హవా..

-నియోజకవర్గంలో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహిస్తాం..

-పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తాం..

-ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు జహీర్ అలీ..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, వచ్చే స్థానిక ఎన్నికల్లో నియోజకవర్గంలో ఎంఐఎం సత్తా చాటుతుందని ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు జహీర్ అలీ ఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తో ఆదివారం భరోసా ఇచ్చారు. హైదరాబాదులోని ఎంఐఎం కార్యాలయంలో ఆర్మూర్ పట్టణంతో పాటు నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. పట్టణం నుండే కాకుండా, నియోజకవర్గం నుండి ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు అధ్యక్షతన హైదరాబాద్ కు తరలి వెళ్లారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో మైనార్టీలు అత్యధికంగా ఉన్న వార్డుల్లో ఎంఐఎం అభ్యర్థులను గెలిచే విధంగా చూడాలని అసదుద్దీన్ ఓవైసీ జహీర్ అలీ కి సూచించారు. గెలిచే అభ్యర్థుల కోసం జల్లెడ పట్టండి, అభ్యర్థుల గెలుపు కోసం ముందస్తుగా పక్క ప్రణాళిక రూపొందించుకోవాలన్నాని జహీర్ కు సూచించారు. గెలిచే అభ్యర్థులను ఎంపిక చేసి పోటీలో నిలబెట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆర్మూర్ పట్టణంతోపాటు, నియోజకవర్గంలోని ఎంఐఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి తోనే ముస్లింల అభివృద్ధి.. జ్ఞానేశ్వర్ గౌడ్





**వెల్దుర్తి సెప్టెంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు టిడిపి ప్రభుత్వంలోని ముస్లింల అభివృద్ధి అని మాజీ ఎంపీపీ టిడిపి సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ గౌడ్ అన్నారు ఆదివారం పట్టణ సమీపంలోని ముస్లిం శాదిఖాన చుట్టూ కాంపౌండ్ వాల్ కు భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో షాది ఖానా నిర్మాణం జరిగిందని కొన్ని కారణాలవల్ల పూర్తి వాడుకలో రాలేదని అన్నారు అయితే త్వరలోనే అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేసి షాదికానను వాడకలోకి తెస్తామని ఈ సందర్భంగా ముస్లింలకు ఆయన హామీ ఇచ్చారు అనంతరం ముస్లిం సోదరులు పెద్దలు జ్ఞానేశ్వర్ గౌడ్ కి సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఉస్తాద్ షూటింగ్.. గొడవేంటి?

**అదే సమయంలో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ జరుగుతున్న అన్నపూర్ణ స్టూడియోస్ వద్ద నేడు ఉదయం వాగ్వాదం చోటు చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి.**

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. రాజకీయ కార్యకలాపాల్లో బిజీగా ఉన్నా.. తాను ఇప్పటికే ఓకే చెప్పిన సినిమాలను కంప్లీట్ చేస్తున్న విషయం తెలిసిందే. రీసెంట్ గా హరిహర వీరమల్లు మూవీ రిలీజ్ కాగా.. ఆ తర్వాత ఓజీని పూర్తి చేశారు. మరికొద్ది రోజుల్లో ఆ సినిమా విడుదల అవ్వనుండగా.. ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ షూట్ లో పాల్గొంటున్నారు. స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఆ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుండగా.. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోస్ లో ఇప్పుడు షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు మేకర్స్. కన్నడ సూపర్ హిట్ హారర్ మూవీ.. తెలుగు ట్రైలర్ చూశారా? అదే సమయంలో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ జరుగుతున్న అన్నపూర్ణ స్టూడియోస్ వద్ద నేడు ఉదయం వాగ్వాదం చోటు చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. పలువురు ఫిలిం ఫెడరేషన్ నాయకులు అక్కడ నిరసన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సమాచారం. అయితే ఫిలిం ఫెడరేషన్ నాయకులు నేటి నుంచి బంద్ కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. సినీ కార్మికులను ఇవాళ్టి నుంచి షూటింగ్స్ కు వెళ్లొద్దని, 30 శాతం వేతనాలు పెంచితే తప్ప షూటింగ్స్ కి వెళ్లొద్దని తెలిపింది. వేతనాలు పెంచాలన్న డిమాండ్ కు సరైన స్పందన లేకపోవడంతో ఆ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటన విడుదల చేసింది. టాలీవుడ్ లో సమ్మె.. ఆ బడా సినిమాలపై ఎఫెక్ట్ తప్పదా? అదే సమయంలో షూటింగ్ కు బ్రేక్ ఇవ్వడానికి ఇష్టపడని ఉస్తాద్ మేకర్స్.. చెన్నై, ముంబయి సహా పలు ప్రాంతాల నుంచి సినీ కార్మికులను తెప్పించుకుని చిత్రీకరణ జరుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఫిలిం ఫెడరేషన్ నాయకులు అక్కడికి చేరుకుని నిరసన తెలపడంతో మేకర్స్ తో వాగ్వాదం జరిగిందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఆ సమయంలో పవన్ సెట్స్ లో ఉన్నారో లేదో క్లారిటీ లేదు. కానీ ఫిలిం ఫెడరేషన్ నాయకులు మాత్రం పవన్ ను కలుస్తామని నినదించినట్లు తెలుస్తోంది. తమ కష్టం పవన్ కు తెలుసని, అందుకే కలుస్తామని అన్నారని సమాచారం. ఇందులో నిజమెంత ఉందో మాత్రం తెలియదు. కానీ సోషల్ మీడియా, సినీ వర్గాల్లో ఫుల్ గా ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి.

## సోషల్ మీడియాని షేక్ చేసిన వైరల్ వయ్యారి వీడియో సాంగ్ విడుదల..ఫుల్ సాంగ్ చూసేయండి..!



ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాని బాగా ఊపేసిన సాంగ్ వైరల్ వయ్యారి. 'వైరల్ వయ్యారి నేనే.. వయసొచ్చిన అణుబాంబును' అనే పాటని ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్‌లలో చిన్నా-పెద్దా అనే తేడా లేకుండా ప్రతి వయస్సు వారు తమదైన స్టైల్లో డ్యాన్స్‌లు చేస్తూ అలరించారు. ఇటీవలే కర్ణాటకకు చెందిన ఓ విద్యార్థిని ఈ పాటకు అదిరిపోయే డ్యాన్స్ చేసి హీరో మనసు గెలుచుకుంది. చిన్నారి డ్యాన్స్ చూసి ఆకర్షితులైన కిరీటి, తన సోషల్ మీడియా ఖాతాలో ఈ వీడియోను షేర్ చేస్తూ చిన్నారిని మెచ్చుకున్నారు. అంతేకాదు, ఆమెకు ఒక చిన్న కానుక కూడా అందించారు. ఇటీవలి కాలంలో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన పాటల్లో వైరల్ వయ్యారి సాంగ్ ముందు వరుసలో నిలిచింది . కిరీటి, శ్రీలీల జంటగా నటించిన జూనియర్ సినిమాలోని ఈ పాటకు యూట్యూబ్‌లోనూ, సోషల్ మీడియాలోనూ విపరీతమైన క్రేజ్ దక్కింది. దేవిశ్రీ ప్రసాద్ ఇచ్చిన ఉత్సాహభరితమైన ట్యూన్స్‌కు కిరీటి, శ్రీలీల డ్యాన్స్ స్టెప్పులు పర్ఫెక్ట్ మాస్‌తో మేళవించడంతో ఈ సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటికే లిరికల్ వర్షన్ అభిమానుల్ని ఊపేసింది. ఇప్పుడు తాజాగా ఫుల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇప్పుడు ఈ వీడియో కూడా నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. మీరు ఈ వీడియోపై ఓ లుక్కేయండి. జూనియర్ సినిమా విషయానికి వస్తే.. ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి గాలి జనార్ధన రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయం అయిన ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. రాధాకృష్ణ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రం జులై 18న తెలుగు, కన్నడ భాషలలో విడుదలైంది. ఈ సినిమా మంచి వసూళ్లు సాధించింది. ముఖ్యంగా 'వైరల్ వయ్యారి' పాటకు యువత విపరీతంగా స్పందిస్తోంది. శ్రీలీల ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్, కిరీటి స్టెప్పులకు అభిమానులు ఫిదా అయ్యారు.

# ఘాటిపై క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన మేకర్స్ ఆ రోజు నుండే పాలన ప్రారంభం




టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ అనుష్క శెట్టి. హీరోల సరసన నటిస్తూనే లేడి ఓరియెంటెడ్ చిత్రాలలో తన దైన నటతో ఎంతగానో అలరించింది. బాహుబలితో అనుష్కకి మంచి స్టార్‌డమ్ దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కించుకుంది. కాని ఆ తర్వాత సినిమాల సంఖ్య తగ్గించింది.అడపాదడపా సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరించే ప్రయత్నం చేస్తుంది. ఇప్పుడు అనుష్క చేస్తున్న తాజా చిత్రం ఘాటీ. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ప్రారంభ దశ నుంచే మంచి హైప్ క్రియేట్ చేసుకుంది. 'వేదం', 'కంచె', 'గౌతమిపుత్ర శాతకర్ణి' లాంటి సినిమాలతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న క్రిష్ %-% అనుష్క కలయికపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ సమర్పణలో , రాజీవ్ రెడ్డి మరియు సాయిబాబా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పోస్టర్స్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. 'ఘాటీ'ను మొదట ఏప్రిల్ 18 న విడుదల చేయాలని మేకర్స్ ప్రణాళిక వేసినప్పటికీ, షూటింగ్ ఆలస్యం కారణంగా అప్పటికి విడుదల కాలేకపోయింది. తదుపరి, జులై 11 న సినిమా విడుదల చేస్తామని అధికారికంగా ప్రకటించారు. షూటింగ్ పూర్తవడం, ప్రచార కార్యక్రమాలు మొదలవడం చూసి అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. సీజీ (కంప్యూటర్ గ్రాఫిక్స్) పనులు పూర్తి కాకపోవడంతో మళ్లీ వాయిదా పడింది. అయితే సినిమా విజువల్ స్టాండర్డ్స్‌ను అత్యున్నతంగా చూపించాలన్న ఉద్దేశంతో నాణ్యతపై రాజీ పడకుండా గ్రాఫిక్స్ పనులను జాగ్రత్తగా పూర్తిచేస్తున్నామని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి.తాజాగా ఘాటీ మేకర్స్ గుడ్ న్యూస్ ప్రకటించారు. ఈ సినిమాకి సంబంధించిన రిలీజ్ తేది, ట్రైలర్ ఆగస్ట్ 6 బుధవారం ప్రకటించనున్నట్టు తెలియజేశారు. మీ నిరీక్షణ ముగించే సమయం ఆసన్నమైంది. త్వరలో ఆమె పాలన ప్రారంభం అవుతుందంటూ తెలియజేశారు. ఈ పోస్ట్ చూసిన నెటిజన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అనుష్క మళ్లీ మ్యాజిక్ చేస్తుందా? క్రిష్ చూపించే విజువల్ ఎక్స్‌పీరియెన్స్ ఎలా ఉంటుందో త్వరలోనే తెలుస్తుంది.

## మహేష్ బర్త్‌డేకి సర్‌ప్రైజ్ లేనట్టేనా.. రాజమౌళి ప్లాన్ ఏంటి?



దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి , సూపర్‌స్టార్ మహేశ్ బాబు కలయికలో తెరకెక్కుతున్న %యూవీదీ%29పై ఇప్పటికే ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. 2027లో విడుదల కానున్న ఈ పాన్-వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ మూవీకి సంబంధించి ప్రతీ అంశం గోప్యంగానే ఉంటుంది.గత కొద్ది రోజులుగా మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈసారి మహేశ్ బాబు పుట్టినరోజు (ఆగస్ట్ 9) సందర్భంగా చిత్రానికి సంబంధించి ఎలాంటి టీజర్, మోషన్ పోస్టర్ విడుదల చేయకపోవడం ఆయన ఫ్యాన్స్‌ను కొంత నిరాశకు గురిచేసింది. సాధారణంగా హీరోల బర్త్‌డే సందర్భంగా చిన్న అప్డేట్ అయినా ఇచ్చే ట్రెండ్‌ను రాజమౌళి ఈసారి పక్కన పెట్టారు. ట్రెడిషనల్ ప్రమోషన్ పద్ధతులకు రాజమౌళి గుడ్‌బై చెప్పినట్టు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సక్సెస్ సాధించిన తర్వాత, రాజమౌళి ఫోకస్ అంతర్జాతీయ మార్కెట్‌పైనే ఉంది. అదే దిశగా కూడా ఒక గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపొందుతుంది. ఇందులో మహేశ్ బాబుతో పాటు బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రల్లో నటించనున్నారు. ప్రస్తుతం సినిమాకు సంబంధించి టెస్ట్ షూట్లు, కాస్ట్యూమ్ %ఉ% మేకప్ ట్రయల్స్, స్టంట్ కొరియోగ్రఫీ, ప్రీ విజువలైజేషన్ వర్క్ నడుస్తున్నాయి. ఆస్కార్ విజేతలు, ఇంటర్నేషనల్ వీఎఫ్ఎక్స్ స్టూడియోలతో కలసి సినిమా పని వేగంగా సాగుతోంది. రాజమౌళి ఎప్పటిలానే స్క్రిప్ట్, టెక్నికల్ పరంగా ఎన్నో ప్రయోగాలు చేస్తూ, అత్యున్నత స్థాయి ప్రమాణాలతో సినిమా రూపొందిస్తున్నారు. ఫస్ట్ లుక్ ఎప్పుడు వస్తుందో అధికారికంగా తెలియకపోయినా, ప్రాజెక్ట్ పట్ల ఉత్సాహం మాత్రం రోజురోజుకీ పెరుగుతోంది. అయితే అభిమానుల ఎదురుచూపులకు ఇంకొన్ని నెలలు వేచి ఉండాల్సిన అవకాశం ఉంది.వచ్చే ఏడాది 2026 ఆగస్టులో ఓ సాలిడ్ ఫస్ట్ లుక్ లేదా గ్లిమ్స్ లేదా టీజర్ రిలీజ్ చేసి సినిమాని హైప్ పెంచాలని రాజమౌళి భావిస్తున్నారట. ఈ విషయం తెలిసిన అభిమానులు ఇప్పుడు కాస్త డిజప్పాయింట్ అవుతున్నారు. మరికొందరు రాజమౌళి సినిమా అంటే వెయిట్ చేయాల్సిందేనని సర్ది చెప్పుకుంటున్నారు.




## వంద కోట్ల మార్క్‌ని అవలీలగా దాటేసిన యానిమేటెడ్ మూవీ.. మహావతార్ నరసింహాకి కలెక్షన్ల వర్షం

ఒక సినిమా విజయం సాధించాలంటే భారీ బడ్జెట్, స్టార్ హీరోలు, రొంటిక్ సీన్లు, ఐటెం పాటలు అవసరం లేదని 'మహావతార్ నరసింహ' యానిమేషన్ చిత్రంతో రుజువైంది. స్టార్ కాస్టింగ్ లేని ఈ సినిమా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుంది.. రొటీన్ కమర్షియల్ ఫార్ములాలకు దూరంగా, కథకే ప్రధానంగా నిలిచిన ఈ చిత్రం భారత బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోంది. హొంబలే ఫిల్మ్స్ (కేజీఎఫ్, కాంతార, సలార్ ఫేమ్) మరియు క్లీమ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా రూపొందించిన ఈ చిత్రం, జూలై 25న దేశవ్యాప్తంగా పరిమిత థియేటర్లలో విడుదలైంది. ఇప్పటికీ ప్రేక్షకుల నుంచి భారీ ఆదరణ లభిస్తోంది. దేవతల రాక్షసుల మధ్య మహా సంగ్రామాన్ని ఆధారంగా తీసుకొని, ప్రహ్లాదుని చరిత్ర, హిరణ్యకశిపుడితో విష్ణువు రూపమైన నరసింహుడు పోరాటం వంటి పౌరాణిక అంశాల ఆధారంగా ఈ చిత్రాన్ని దర్శకుడు అశ్విన్ కుమార్ తెరకెక్కించారు. ?15 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం తొలి రోజు ?1.75 కోట్లు మాత్రమే వసూలు చేసింది. కానీ మౌత్ టాక్ బలంగా ఉండటంతో కలెక్షన్లు భారీగా పెరిగాయి. 10 రోజులకు గాను ?105 కోట్లు వసూలు చేసి భారత చరిత్రలో అత్యధికంగా వసూలు చేసిన యానిమేటెడ్ సినిమాగా నిలిచింది. 'మహావతార్ నరసింహ' విజయం ద్వారా మరోపక్క పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమాకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. హిందూ సంస్థలు, స్వామీజీలు కూడా ఈ చిత్రాన్ని స్వయంగా ప్రమోట్ చేయడమే కాక, ప్రత్యేక ప్రదర్శనలకు హాజరవుతున్నారు. హైదరాబాద్‌లో 200 మంది స్వామీజీలు కలిసి ఓ థియేటర్‌లో ఈ సినిమా ప్రత్యేకంగా వీక్షించడం, ఈ చిత్రం ప్రాచుర్యం ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తుంది. ఈ విజయం 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'పై భారీ అంచనాలను నెలకొల్పుతోంది. రాబోయే రోజుల్లో మరిన్ని పౌరాణిక కథల ఆధారంగా యానిమేషన్ సినిమాలు వెలుగు చూడబోతున్నాయి. రానున్న రోజులలో మరిన్ని భారతీయ యానిమేషన్ సినిమాలకు దారి తీసే మార్గదర్శక చిత్రంగా మహవతార్ నరసింహ నిలవబోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## నితిన్ తమ్ముడు చిత్రానికి థియేటర్లలో రెస్పాన్స్ నిల్.. కానీ నెట్‌ఫ్లిక్స్‌లో మాత్రం

టాలీవుడ్ యాక్టర్ నితిన్ ఇటీవలే 'తమ్ముడు' తో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. వకీల్ సాబ్ ఫేం వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్నఈ మూవీలో జులై 4న గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న నితిన్‌కు భారీ నిరాశనే మిగిల్చింది. మరోవైపు నిర్మాత దిల్ రాజుకు కూడా థియాట్రికల్ రన్ నష్టాలనే మిగిల్చింది. ఎమోషనల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో సాగే కథనాన్ని అందించే ప్రయత్నం చేసిన డైరెక్టర్ వేణు శ్రీరామ్ వ్యూవర్స్‌ను ఇంప్రెస్ చేయడంలో విఫలమయ్యాడు. కాగా ఈ చిత్రం ఇటీవలే నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగుతోపాటు ఇతర దక్షిణాది భాషల్లో



ప్రీమియర్ అయింది. అయితే తాజా ఫీల్ అందించడంలో.. ప్రేక్షకులను ఎంగేజ్ చేయడంలో వెనకబడిందని చాలా మంది వ్యూవర్స్ అభిప్రాయం వ్యక్తం చేయగా.. నితిన్ రీసెంట్ కథలతో పోలిస్తే ఉత్తమంగా ఉందంటూ మరికొందరు పేర్కొన్నారు. ఈ సినిమాతో సప్తమి గౌడ, స్వసిక టాలీవుడ్ డెబ్యూ ఇచ్చారు. సీనియర్ నటి లయ ఈ చిత్రంతో సిల్వర్ స్క్రీన్‌పై రీఎంట్రీ ఇచ్చింది. ఈ తారల ఎంట్రీ సినిమాపై ఆసక్తిని పెంచినప్పటికీ.. వారి పాత్రలు మాత్రం ప్రేక్షకులపై అంతగా ప్రభావం చూపించలేకపోయాయి. ఇక వర్ష బొల్లమ్మ తన నటనతో సినిమాకు హైలెట్‌గా నిలిచిందని చెప్పొచ్చు. ఈ చిత్రానికి కాంతార ఫేం అజనీశ్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు-శిరీష్ సంయుక్తంగా తెరకెక్కించారు. నితిన్ నెక్స్ట్ బలగం ఫేం వేణు యెల్దండి డైరెక్షన్‌లో ఎల్లమ్మ సినిమాలో నటిస్తున్నాడని తెలిసిందే.

## కాంతార 3లో జూనియర్ ఎన్టీఆర్ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పూనకాలే..!



హొంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందిన కాంతార చిత్రం ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ మూవీ సాధించిన విజయంతో ఇప్పుడు కాంతార ప్రీక్వెల్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. రిషబ్ శెట్టి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రీక్వెల్ షూటింగ్ ఇప్పటికే పూర్తి కాగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అక్టోబర్ 2న సినిమా రిలీజ్ కానుంది. ఈ సమయంలో 'కాంతార 3'కి సంబంధించిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈసారి కథని మరో లెవెల్‌కు తీసుకు వెళ్లాలనుకుంటున్న రిషబ్ శెట్టి, విభిన్నమైన కథాంశాన్నిఎంచుకున్నట్టు సమాచారం. అంతేకాకుండా ప్రాజెక్ట్‌లోకి తెలుగు స్టార్ హీరోని కూడా తీసుకోవాలని అనుకుంటున్నాడట. ఇప్పటికే హొంబలే ఫిల్మ్స్ పాన్ ఇండియా లెవెల్‌కి తమ సినిమాలను తీసుకెళ్లడంలో బిజీగా ఉండగా, 'కాంతార 3'లో ప్రత్యేకమైన కాంబోని సెట్ చేస్తుందనే టాక్ వినిపిస్తుంది. ఈ క్రమంలో కాంతార3లో ఎన్టీఆర్‌ని ఓ కామియో పాత్రకి తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారట. ఇదే నిజమైతే మాత్రం ఫ్యాన్స్ కి పూనకాలు గ్యారెంటీ. అంతేకాదు ఇండియన్ సినిమా స్థాయిలో ఓ బ్లాక్‌బస్టర్ అప్‌డేట్ అవుతుందని అభిప్రాయపడుతున్నారు. రిషబ్ శెట్టి కథలకు, ఎన్టీఆర్ యాక్షన్, ప్రెజెన్స్‌కు క్రేజీ ఫాలోయింగ్ ఉన్నందున ఈ చిత్రంపై అంచనాలు భారీగా పెరుగుతాయి. ఇప్పటికే హొంబలే ఫిల్మ్స్ ఎన్టీఆర్‌తో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. స్క్రిప్ట్ స్టేజిలోనే ఎన్టీఆర్ పేరు ఫిక్స్ అయిందని, రిషబ్ శెట్టి కూడా తన కథకు ఎన్టీఆర్ అయితే బెస్ట్ అని భావించినట్టు సమాచారం. అతి త్వరలోనే ఈ విషయాన్ని అధికారికంగా కూడా ప్రకటిస్తారని అంటున్నారు. ఆ మధ్య ఎన్టీఆర్, కర్ణాటక వెళ్లినప్పుడు రిషబ్ శెట్టి, ప్రశాంత్ నీల్‌లతో ఎక్కువ సేపు గడిపాడు.ఏకంగా రిషబ్ శెట్టి ఇంటికి వెళ్లి, వారి ఆతిథ్యం స్వీకరించాడు.. ఆ సమయంలో ఎన్టీఆర్‌కి 'కాంతార 3' కథ వినిపించాడని, అందులో 15 నిమిషాల పాటు కనిపించే కీ రోల్ చేసేందుకు ఒప్పించాడని ఇండస్ట్రీ టాక్.



## మన చాంపియన్ తో కరీనా.. స్టన్నింగ్ గ్లామర్ ట్రీట్!

**బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ ఖాన్ ఎప్పటికప్పుడు ట్రెండింగ్ లో ఉండేలా తన ఫ్యాషన్ సెలెక్షన్లతో ఆకట్టుకుంటుంది.**



బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ ఖాన్ ఎప్పటికప్పుడు ట్రెండింగ్ లో ఉండేలా తన ఫ్యాషన్ సెలెక్షన్లతో ఆకట్టుకుంటుంది. తాజాగా ఆమె జిమ్ లుక్‌లో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు వైరల్‌గా మారాయి. వర్కౌట్ కోసం తీర్చిదిద్దిన స్టైలిష్ అథ్లెజర్ లుక్‌లో కరీనా అటు ఫిట్‌నెస్ విషయంలోనూ, ఇటు గ్లామర్ పరంగానూ మెరిసిపోతూ కనిపించింది. మరింత ఆసక్తికరంగా.. ఆమెతో కలిసి షాట్‌లో బాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కూడా ఉన్నారు. ఈ ఇద్దరి కాంబినేషన్ చూసిన నెటిజన్లు ఫిదా అవుతున్నారు. వంగా ఎంత ప్లాన్ చేసినా సెట్టవ్వట్లేదుగా..? ఫోటోలలో కరీనా వైన్మెంట్ కలర్ బాడీకాన్ లెగింగ్స్, స్టైలిష్ స్పోర్ట్స్ బ్రాతో యాక్టివ్‌వేర్‌ను కాస్త గ్లామర్ టచ్‌లో చూపించింది. మరో అవుట్ ఫిట్‌లో మెరూన్ టోన్ స్పోర్ట్స్ సెట్‌లోనూ మెరిసింది. స్పోర్ట్స్ షూస్, హైసోక్స్ కలయికలో ఆమె లుక్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇట్స్ జిమ్ క్లాస్, టుడే అండ్ ఎవరిడే.. అని క్యాప్షన్ కూడా పెట్టింది. ఇవి ఫిట్‌నెస్‌పై ఆమె ఆసక్తిని తెలియజేస్తున్నాయనడంలో సందేహం లేదు. కరీనా తన వయస్సులోనూ ఫిట్‌గా ఉండటం, అందాన్ని ఎప్పటికప్పుడు మెయింటైన్ చేయడం ఇదే కాదు మొదటిసారి కాదు. కరీనా కెరీర్ విషయానికి వస్తే.. 2000లో రెఫ్యూజీ సినిమాతో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన ఈ అందాల భామ, తన నటనతో ఎన్నో హిట్ సినిమాలు అందించింది. జబ వి మెట్, తషన్, త్రీ ఇడియట్స్, బజరంగీ భాయిజాన్, ఉడ్తా పంజాబ్, గుడ్ న్యూస్, లాల్ సింగ్ ఛడ్డా వంటి చిత్రాల్లో ఆమె నటనకు ప్రశంసలు దక్కాయి. కన్నడ సూపర్ హిట్ హారర్ మూవీ.. తెలుగు ట్రైలర్ చూశారా? స్టార్ హీరోలతో పాటు కంటెంట్ ఆధారిత పాత్రలను కూడా చేసి తన ప్రత్యేకతను నిలబెట్టుకుంది. ప్రత్యేకంగా చెప్పాలంటే, గ్లామర్‌కి తగ్గట్టే పర్ఫామెన్స్ చూపించగలిగే తక్కువమంది నటీమణుల్లో కరీనా ఒకరు. తాజాగా ఆమె ఓపెన్‌గా సోషల్‌లైఫ్, వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ పై ఫోకస్ చేస్తూ, తన ఫిట్‌నెస్ షెడ్యూల్‌ను అందరితో షేర్ చేస్తూ మరింతగా మోటివేట్ చేస్తోంది. గతంలో ప్రసవాల అనంతరం బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్‌తో ఆమె అందించిన మెసేజ్ ఎంతో మందికి ప్రేరణగా మారింది. ఇక ఇప్పుడు జిమ్ లుక్ ఫోటోలతో మళ్లీ చర్చలోకి వచ్చింది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559